జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుండి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 239 విశాఖపట్నం
శనివారం 29 ఏప్రిల్ 2023
8 పేజీలు
వెల : 5.00

మీడియా ముందు..
పరేడ్ ఎందుకు?
అతిక్ హత్యపై యుపి సర్కార్‌ని ప్రశ్నించిన సుప్రీం

న్యూఢిల్లీ : 'గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతిక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌లను ఆస్పత్రి ఎంట్రన్స్ వరకు నేరుగా తీసుకెళ్లకుండా మధ్యలో మీడియా ముందు ఎందుకు పరేడ్ చేశారు?' అని సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ నెల 15న మెడికల్ చెకప్ కోసం ప్రయాగ్‌రాజ్‌లోని మోతీలాల్ నెహ్రూ ఆస్పత్రికి రాత్రి 10.30గంటల సమయంలో తీసుకొచ్చి, మీడియా సమావేశం ఏర్పాటు చేయగా, ముగ్గురు కాల్చి చంపిన సంగతి తెలిసిందే. "వారిని మెడికల్ చెకప్ కోసం తీసుకెళుతున్నట్లు, పైగా ఏ ఆస్పత్రికి తీసుకెళుతున్నారో ఎలా తెలిసిందని" సుప్రీం బెంచ్ న్యాయవాది ముకుల్ రోహిత్‌గిని ప్రశ్నించింది. రెండు రోజులకోసారి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకొస్తామని, దుండగులు మూడు రోజుల నుండి వస్తున్నారంటూ హత్యలను సమర్థించడానికి రోహిత్‌గి ప్రయత్నించారు. తాము వీడియో చూశామని.. అతిక్, ఆయన సోదరుడు, కుమారుడు, మరో సహచరుడు హత్య, తీసుకున్న చర్యల వివరాలను తెలియజేస్తూ మూడు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని బెంచ్ ఆదేశించింది.

శ్వేతది హత్య కాదు
ఆత్మహత్యే : విశాఖ సీపీ వెల్లడి

అమరావతి : వైజాగ్ ఆర్కే బీచ్‌లో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించిన వివాహిత గురువెల్లి శ్వేత (24) మృతి కేసును పోలీసులు ఛేదించారు. ఆమెను ఎవరూ హత్య చేయలేదని , ఆమె మనస్తాపంతో విశాఖ బీచ్‌లో ఆత్మహత్య చేసుకుందని విశాఖ సీపీ త్రివిక్రమ్ వర్మ వెల్లడించారు. శ్వేత ఇంటిలో లభించిన సూసైడ్ నోట్, శ్వేత మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో వెల్లడయిందని ఆయన పేర్కొన్నారు. అయితే శ్వేత పేరుపై ఉన్న ఆస్తితో పాటు ఆడపడుచు, ఆమె భర్త లైంగిక వేధింపుల వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని ఆయన తెలిపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్టు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలాపేటకు చెందిన శ్వేత రైల్వే ఆసుపత్రిలో ఉద్యోగం చేసేది. ఉద్యోగరీత్యా ఐదేళ్లుగా విశాఖలోని దొండపర్తిలో శ్వేత నివాసం ఉండేది. గతేడాది ఏప్రిల్ 15న నడిపూరు గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ మణికంఠతో శ్వేతకు వివాహమైంది. అప్పటి నుంచి అత్తమామలతో కలిసి నడిపూరులోనే శ్వేత ఉంటోంది. భర్త మణికంఠ 15 రోజుల క్రితం ఉద్యోగరీత్యా హైదరాబాద్ కి వెళ్లాడు. అప్పటి నుంచి తరుచుగా అత్తమామలతో శ్వేతకు గొడవలు జరుగుతున్నాయని తల్లి రమాదేవి పోలీసులకు వివరించింది. ఈనెల 25న అత్తతో శ్వేతకు మరోసారి గొడవ జరిగింది. ఇదే విషయమై భర్త మణికంఠతో కూడా ఫోన్‌లో వాగ్వాదం జరిగింది. దీంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆమె మరుసటి రోజు 26వ తేదీన వైజాగ్ ఆర్కే బీచ్‌లో శవమై తేలింది.

మాదక ద్రవ్యాల నివారణే ధ్యేయం: జగన్

హైదరాబాద్ : మాదక ద్రవ్యాల నివారణే ధ్యేయంగా పోలీసు అధికారులు దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కాలేజీలో ఎస్ఈబీ టోల్‌ఫ్రీ నంబర్‌ను డిస్‌ప్లే చేయాలని సూచించారు. వీటికి సంబంధించి పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టాలన్నారు.. జిల్లాల పోలీసు కార్యాలయాల్లో ప్రత్యేక డివిజన్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.. కాలేజీల్లో ఇంటెలిజెన్స్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, వారి నుంచి నిరంతరం సమాచారం తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల తయారి, రవాణా, పంపిణీ చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయాల్లో మహిళా పోలీసులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు .15 వేల మందికి పైగా మహిళా పోలీసులు ఉన్నారు. వారు సమర్థవంతంగా పని చేసేలా, వారి నుంచి మంచి సేవలు పొందేలా చూడాలని ఆదేశించారు.

పెరూ సరిహద్దుల్లో 60 రోజుల పాటు
అత్యవసర పరిస్థితి

లిమా : ఈక్వెడార్, కొలంబియా, బ్రెజిల్, చిలీలతో సరిహద్దు ప్రాంతాల్లో పెరూ 60 రోజుల అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. జరుమిల్లా (టుంబేస్), సులానా, అయబాకా, శాన్ ఇగ్నాసియో, మేనాస్, లరెటో, డేటెమ్‌డెల్, మరానొవ్ తహుమాను, టాక్నా, టార్టా ప్రాంతాల నుండి పెరుగుతున్న వలసలను అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెరూ అధ్యక్షురాలు డినా బలూర్టే పేర్కొన్నారు. జాతీయ పోలీసులు, సాయుధ బలగాలు సరిహద్దుల్లో నియంత్రణను పర్యవేక్షిస్తారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, భద్రత, అసెంబ్లీ, ఉద్యమ స్వేచ్ఛల సాధనను పరిమితం చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం చట్రానికి లోబడి నిఘా చర్యలు చేపడతామని బలూర్టే పేర్కొన్నారు. దేశంలో నేరాల పెరుగుదలకు వలసదారులే కారణమని బలూర్టే ఆరోపించారు. ఇది పెద్ద అభద్రతా సమస్యగా పేర్కొన్నారు. పెరూవియన్ మంత్రిమండలి కూడా ఈ నిబంధనలను ఆమోదించింది. ఈచర్య ద్వారా విదేశీ వలసదారులను సులభతరంగా క్రమబద్ధీకరించవచ్చని తెలిపింది.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: చంద్రబాబు



విజయవాడ: ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేసి ఢిల్లీకి పంపిస్తామని స్పష్టం చేశారు. భారతరత్న ఇచ్చేవరకు అడుగుతూనే ఉంటామని ప్రకటించారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల అంకురార్పణ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ వ్యక్తి కాదు.. శక్తి అని కొనియాడారు. ఎన్టీఆర్ ఎక్కడ ఉంటే అక్కడ స్ఫూర్తి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ తనకు తానే సాటన్నారు. ఎన్టీఆర్ లాంటి నటుడు, నాయకుడు రావాలంటే ఆయన మళ్లీ పుట్టాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో ఎలా క్రమశిక్షణతో ఉండాలో ఆచరించి చూపారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరును పర్యాటక కేంద్రంగా మారుస్తామని ప్రకటించారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చింది అధికారం కోసం కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆయన పార్టీ పెట్టారని తెలిపారు. దేశ రాజకీయాలపైనా ఎన్టీఆర్ తన ముద్ర వేశారని చంద్రబాబు కొనియాడారు. ఎన్టీఆర్ పేరుతో మెమోరియల్ రూపొందేలా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించిన పార్టీ టీడీపేనని చంద్రబాబు పేర్కొన్నారు.

కశ్మీర్ మాజీ గవర్నర్
ఇంటికి సీబీఐ అధికారులు..

ఢిల్లీ: ఇన్సూరెన్స్ స్కామ్‌కు సంబంధించిన కేసులో జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఢిల్లీలోని నివాసానికి శుక్రవారం సీబీఐ అధికారులు చేరుకున్నారు. 2018 ఆగస్టు 23 నుంచి 2019 అక్టోబర్ 30 మధ్యకాలంలో తాను జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా పని చేసిన సమయంలో రెండు ఫైళ్లకు ఆమోదముద్ర వేసేందుకు తనకు రూ.300కోట్ల ముడుపులు ఆశచూపారంటూ ఆరోపణలు చేసిన మాజీ గవర్నర్‌ను విచారిస్తున్నారు. ఆర్‌కేపురం ప్రాంతంలోని సోమ్ విహార్‌లోని ఆయన నివాసానికి ఉదయం 11.45 సమయంలో అధికారులు వచ్చారు. ఆరోపణలపై వివరణ కోరేందుకే సీబీఐ ఆయనను ప్రశ్నించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కేసులో మాలిక నిందితుడు, అనుమానితుడు కాదని పేర్కొన్నారు. గత ఏడు నెలల కాలంలో సత్యపాల్ మాలిక్‌ను సీబీఐ ప్రశ్నించడం ఇది రెండోసారి. జమ్మూ కశ్మీర్ గవర్నర్‌గా పదవి నుంచి తప్పుకున్న తర్వాత గతేడాది అక్టోబర్‌లో ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేశారు. తాజాగా మరోసారి వివరణ కోరుతూ సీబీఐ అధికారులు నోటీసులు పంపారు. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నిజాలు మాట్లాడి కొందరు వ్యక్తుల పాపాలను బయటపెట్టానని, అందుకే సీబీఐ అధికారులు తనను కలుసుకోవచ్చున్నారు. తాను రైతు కొడుకునని, భయపడే ప్రసక్తే లేదన్నారు. నిజంపైనే నిలబడతానంటూ ట్వీట్ చేశారు. జమ్మ కశ్మీర్‌లోని పభ్యు ఉద్యోగులకు గ్రూప్ మెడికల్ ఇన్సురెన్స్ స్కీమ్‌తో పాటు రూ.2200కోట్ల కిరూ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన సివిల్ వర్క్ పనులకు సంబంధించి ముడుపులు ఇవ్వజూపినట్లు సత్యపాల్ మాలిక్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై సీబీఐ రెండు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసి విచారణ జరుపుతున్నది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

ద్వేషపూరిత ప్రసంగాలపై కేసులు నమోదు చేయండి..
రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: ద్వేషపూరిత ప్రసంగం దేశ సెక్యులరిజాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన నేరమని సుప్రీంకోర్టు తెలిపింది. ఇలాంటి ప్రసంగం చేసిన వ్యక్తి కులం, వర్గం, మతంతో సంబంధం లేకుండా చట్టాన్ని ఉల్లంఘించేందుకు ఎవరినీ అనుమతించబోమని కోర్టు స్పష్టం చేసింది. ద్వేషపూరిత ప్రసంగాలపై ఎవరూ ఫిర్యాదు చేయనప్పటికీ కేసులు నమోదు చేయాలని పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. 2022లో కేవలం మూడు రాష్ట్రాలకు వర్తించే తీర్పు పరిధిని శుక్రవారం ఈ మేరకు పొడిగించింది. ద్వేషపూరిత ప్రసంగాలపై కేసులు నమోదు చేయడంలో జాప్యం చేస్తే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని కూడా సుప్రీంకోర్టు హెచ్చరించింది. కాగా, దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్ట్ షాహీన్ అబ్దుల్లా గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో విద్వేష ప్రసంగాలపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. రాజ్యాంగం ప్రకారం భారత్ లౌకిక దేశమని, మత తటస్థమని స్పష్టం చేసింది. 'మతం పేరుతో మనం ఎక్కడికి చేరుకున్నాం? మనం మతాన్ని ఏ స్థాయికి తగ్గించాం? అన్నది నిజంగా విషాదకరం' అని వ్యాఖ్యానించింది. ద్వేషపూరిత ప్రసంగాలు చేసే వారిపై మతాలకు అతీతంగా కఠినంగా వ్యవహరించాలని తొలుత ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ఆదేశించింది. మరోవైపు 2022 అక్టోబర్ 21న సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పును దేశవ్యాప్తంగా వర్తింపజేయాలని కోరుతూ జర్నలిస్ట్ షాహీన్ అబ్దుల్లా మరోసారి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయమూర్తులు కేఎం జోసెఫ్, బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం దీనిపై శుక్రవారం విచారణ జరిపింది. నాటి ఆదేశాల పరిధిని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించింది. ఈ కేసు తదుపరి విచారణను మే 12కు వాయిదా వేసింది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఏలూరు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్, 28 : స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి చెప్పారు. స్పందన , పేదలందరికీ ఇళ్ళు , జగనన్న భూహక్కు, భూరక్ష , నాడు-నేడు కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి శుక్రువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాదని, ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగుగా తీర్చిదిద్దెందుకు మే , 9వ తేదీ నుండి 'జగనన్నకు చెబుదాం ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం 1952 హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రజలు తమ స్పందన దరఖాస్తు పరిష్కార విధానంపై ఫోన్ చేయవచ్చన్నారు. హెల్ప్ లైన్ నెంబర్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగేలా వాలంటీర్లు ప్రజలకు తెలియజేసేలా, ప్రతీ గ్రామ/వార్డ్ సచివాలయాలలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలలో నాణ్యత ఉండేలా అధికారులు పనిచేయాలని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరువస్తుందన్నారు. 'జగనన్నకు చెబుదాం ' కార్యక్రమంలో స్పందన దరఖాస్తుల పరిష్కార విధానాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నేరుగా పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రతీ జిల్లాకు సీనియర్ ఐ. ఏ .ఎస్., అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి ప్రతీ నెల రెండుసార్లు ఆయా జిల్లాలో పర్యటించి స్పందన దరఖాస్తుల పరిష్కారాలపై సమీక్షిస్తారన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అయిన స్పందన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమీక్షిస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులు రీఓపెన్ కాకుండా దరఖాస్తుదారుడు సంతృప్తికరమైన రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ సూపెరింటెండింగ్ ఇంజినీర్లు చంద్ర భాస్కర రెడ్డి, సత్యనారాయణ, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, ఆర్డీఓ పెంచెల్ కిశోరె, డీఈఓ రవి సాగర్, ప్రభృతులు పాల్గొన్నారు.

భీమిలి నియోజకవర్గంలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు ఘనత గంటాదే: వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 28: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం లో నేషనల్ యూనివర్సిటీ ఐఐఎం ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు దేనిని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2014 వా సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు చేసినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అన్ని జిల్లాల నేతలు తమ జిల్లాకు కావాలని పట్టుబడితే విధ్యా మరియు మానవవనరులు శాఖ మంత్రిగా ఉన్న భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఒప్పించి విశాఖపట్నం జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా తను ప్రాథనిత్యం వహించిన భీమిలి నియోజకవర్గం ప్రజానీకం తనపై నమ్మకంతో సుమారు 38000 ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకి మంచి చెయ్యాలన్న తపనతో భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలం గంభీరం పంచాయతీలో నేషనల్ యూనివర్సిటీ ఐఐఎం(ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్) ఏర్పాటుకు ఒప్పించారని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటుకు భూములు కోల్పోయిన చిన్న, సన్నకారు రైతులుకి ఏ రాష్ట్రము ఇవ్వనివిధంగా నష్ట పరిహారం ఇప్పించి ఏ ఇబ్బంది లేకుండా కేంద్ర మంత్రులు మరియు ముఖ్యమంత్రితో దగ్గరుండి శంకుస్థాపన చేయించిన ఘనత గంట శ్రీనివాసరావు దేనిని నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈరోజు ఎంతో మంది విద్యార్థులకి మంచి భవిష్యత్తు తో పాటు ఎంతో మందికి ప్రత్యేక్షం గా మరియు పరోక్షంగా ఉపాధి కలిపించిన మహానుభావుడు, అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చుపిన దార్శినికీదు,అభివృద్ధి అంటే ఏంటో చేతల్లో చుపిన దార్శినికుడు గంటా శ్రీనివాసురావు అని కొనియాడారు. అభివృద్ధి అంటే మాటలు కాదు చేతుల్లో చూపిన నాయకుడు, అధిష్టానం తనకు అప్పగించిన విధ్యా శాఖకే వన్నె తెచ్చిన నాయకుడు గంటా శ్రీనివాసరావు మళ్ళీ భీమిలి నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించాలని తమ అభివృద్ధిని కోరుకుంటున్న భీమిలి నియోజకవర్గం ప్రజలు ఆకాంక్షిస్తున్నారని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

ఇందిరమ్మ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన హెూంమంత్రి తానేటి వనిత

ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వాసులకు శుక్రవారం హెూంమంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. మొదటి విడతగా మొత్తం 780 కుటుంబాలకు పట్టాలు పంపిణీ జరుగుతుందని, అర్హులై ఉన్న ఎవరైనా మిగిలి ఉన్నా అందరికీ పంపిణీ చేస్తామని హెూంమంత్రి తెలిపారు.ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... ఇందిరమ్మ కాలనీలో ప్రజలు ఇంటి పట్టాలు ఒరిజనల్స్ లేక తీవ్రఇబ్బందులు పడేవారని, ఇకపై ఆ కష్టాలకు చెక్ పెడుతూ అర్హులైన అందరికీ వారి పేరు మీదన ఇంటి పట్టాలను అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని పన్నెండేళ్ల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించగలిగామన్న ఆనందం ఉందని, దీనికి కారణం గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు జీవో నెంబర్ 253ని ఫిబ్రవరి-2023లో జీవో నెంబర్ 60 గా మార్చడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. కేవలం 10 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపామని వక్తలు చెప్పారు కానీ వాస్తవానికి ఇది దీర్ఘకాలిక సమస్య అని తెలిపారు. సాధారణంగా ఇంటి స్థలాలకు పట్టాలు ఇస్తామని, కానీ కాలనీ ఇళ్లకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం వెనుక ప్రభుత్వం కృషి ఎంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి-2023లో జీవో నెంబర్ 60 ఇవ్వడం ద్వారా చిరకాల కల నెరవేరిందన్నారు. జీవో వచ్చిన తర్వాత త్వరితగతిన ఇళ్ల పట్టాలు అందించడానికి వాలంటీర్ల వ్యవస్థ, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఉందన్నారు. మన అవసరాలు తెలుసుకుని మన ఇంటి ముంగిటే సేవలు అందించడం రాష్ట్రంలోని సుపరిపాలనకు నిదర్శనం అన్నారు. ఇప్పుడు అందించే పట్టాతో ఇంటిపై బ్యాంకు లోన్ సదుపాయం పొందవచ్చని, కానీ అమ్ముకోవాలంటే 10 సంవత్సరాల తర్వాతనే సాధ్యమని హెూంమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. పట్టాలు పంపిణీ చేసిన అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఇటీవల గెలిచిన ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్సీ శివ రామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయం కేటాయించాలి: ఒమ్మి రఘురామ్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయం కేటాయించి వాళ్ళతో మాట్లాడాలని, ప్రతి రోజు వారు పాఠశాలలో ఎం చేస్తున్నారో, ఏం చదువుతున్నారో తెలుసు కోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, ఏ తల్లిదండ్రులైనా వాళ్ళ పిల్లల భవిష్యత్తు కు కష్ట పడతారని, పిల్లలు అన్నీ ఇవ్వడం ఎంత అవసరమో సమయం కూడా కేటాయించి వారి ప్రవర్తనను ఒక కంట కనిపెట్టాలని అన్నారు, వారిని ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారిగా తయారు చేయాలన్నారు. జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన సోషల్ ఆడిట్ లో భాగంగా జరిగిన పేరెంట్స్ మీటింగ్లో రఘురామ్ పాల్గొని మాట్లాడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు గురించి, వసతుల గురించి తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది. తల్లి దండ్రులు పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం పేదల చదువులకు ఎంతో ఖర్చు చేస్తుందని, కార్పొరేట్ చదువులు ఇంగ్లీష్ మీడియం ద్వారా అందుబాటులోకి తెచ్చిందన్నారు, పాటశాల కు అవసరమైన అన్ని విషయాలలో అన్ని రకాలుగా సహకరిస్తానని తెలియజేసారు. ఆడ పిల్లలను బాగా చదివించాలని, పదవ తరగతి పూర్తయితే పెళ్లిళ్లు చేయడం సరికాదని, అది చట్ట రీత్యా నేరని అమ్మాయి వివాహ వయస్సు 21 సంవత్సరాలుగా ప్రభుత్వం మార్పు చేసిందన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రాజా, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్, బచ్చల సుధీర్,

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు అవగాహనా కల్పించిన పోలీస్ అధికారులు

బాపట్ల ప్రజాపాలన రూరల్ ఏప్రిల్ 28:శుక్రవారం కవిత సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మార్కెట్ వెనుక ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికలను ఉద్దేశించి క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని అలాగే తల్లిదండ్రుల కు గ్రామానికి మంచి పేరు తేవాలని బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థినులకు అర్థమయ్యే రీతిలో దృశ్య రూపంలో చిత్రాలను ప్రదర్శిస్తూ మరియు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్లకార్డులు రూపంలో వారికి చూపిస్తూ ఒకవైపు జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో దానికి కావలసిన స్ఫూర్తినిస్తూనే అదే సమయంలో భవిష్యత్తులో అనుకోని అపద ఎదురైతే ఏ విధంగా ఎదుర్కోవాలి, ఏ విషయాన్ని ఎవరితో పంచుకోవాలి, మొదట ఎవరికీ చెప్పాలి, పోలీసులు సహాయం ఎలా తీసుకోవాలి అనే విషయాల గురించి వివరించారు. తాకకూడని చోట ఎవరైనా తాకితే, భయపడకుండా 'డోంట్ టచ్ మీ' అని గట్టిగా అరిచేలా తర్ఫీదు ఇచ్చారు.ఎస్.ఐ సింగయ్య మాట్లాడుతూ ప్రతి చిన్నారికి గుడ్ టచ్ గురించి బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు తప్పించి బయట వ్యక్తులు ఎవరైనా శరీరంలో ఎక్కడెక్కడ చేతులు వేస్తే అది బ్యాడ్ టచ్ అవుతుందో తెలుసుకోవాలని, బొమ్మల్ని ప్రదర్శిస్తూ విద్యార్థులకు వివరించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు బ్యాడ్ టచ్ చేయటానికి ప్రయత్నిస్తే వెంటనే గట్టిగా అరిచి అక్కడ నుండి వెళ్ళి పోవాలని, సదరు విషయం ఉపాధ్యాయులకు గాని, తల్లిదండ్రులకు గాని, పోలీస్ వారికి గాని తెలియజేస్తే వారికి వెంటనే సాయం అందుతుందని తెలిపారు. దేశంలో నానాటికి బాలికల మీద పెరుగుతున్న దాడులు దృష్టిలో పెట్టుకొని పోక్సో చట్టాలను తీసుకొని వచ్చినారని, కావున బాలికలు ధైర్యంగా చదువుకోవచ్చునని వారికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు అవగాహనా కల్పించిన పోలీస్ అధికారులు. ఈ కార్యక్రమంలో మరుప్రోలు వారి పాలెం సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శి హిమబిందు, హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి, కవితా సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుదే రాజారావు, ఉపాధ్యక్షులు జయ రావు, ఏపూరి జోసఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి

నూజివీడు, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ను ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం చాలా చక్కగా ఉందని కితాబు ఇచ్చినారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వెలిబుచ్చినారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, చిన్నారుల పట్ల వారి సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపాలిని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో, మహిళా పోలీసులతో మాట్లాడి వారి యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకున్నారు. నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్, నూజివీడు రూరల్ సిఐ ఆర్ అంకబాబు, ఆగిరిపల్లి ఎస్సై ఎన్.చంటిబాబు, సిబ్బంది, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

సహస్ర చండీ యాగం ప్రాంగణంలో రెండోరోజు పోటెత్తిన భక్తులు

విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : సహస్ర చండీ యాగం ప్రాంగణం శుక్రవారం వేలాదిమంది భక్తులతో పోటెత్తింది. సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కనున్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుణ దాసు ఆధ్వర్యంలో గురువారం నుండి సహస్ర చండీ యాగం ప్రారంభమైన విషయం విదితమే. రెండోరోజు భక్తుల తాకిడి ఎక్కువైంది. చండీ యాగంలో 80 మంది ఋక్విత్తుల మంత్రోచ్ఛరణతో యాగం ప్రాంగణంలో వేదమంత్రాలు మార్మోగాయి. అనంతరం కల్యాణ వేదికపై ఉభయ దాతలతో సిద్ధి బుద్ధి సమేత గణపతి కల్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. నగరానికి చెందిన ప్రముఖులు చలవాది ప్రకాష్ దంపతులు, గజ్జరపు సుహాసిని కుటుంభం, వైజాగ్ కి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఆర్ వి కే నాయుడు దంపతులు, తదితరులు ఉభయ దాతల పూజల్లో పాల్గొన్నారు. మాస్ట్రో గజల్ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ మహెూత్తర వేడుకలు కానీ వినీ ఎరుగని రీతిలో భక్తులు పోటెత్తారు. అలాగే సహస్ర మహా చండీ 72 అడుగులుఎత్తులో చూసిన భక్తులు పరవశించి పోతున్నారు. చండీ పీఠం వద్ద ఏర్పాటు చేసిన కళా వేదికపై నగర వైసీపీ మహిళా మాజీ కన్వీనర్ లఖంరాజు సునీత వ్యాఖ్యాతగా వ్యవహరించగా సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలు వద్ద సుమారు 5 వేల మంది కి అన్నదానం నిర్వహించారు.శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కరుమారి దాసు,ఉత్సవ కమిటీ కోశాధికారి జ్ఞానేశ్వర్, కమిటీ సభ్యులు వై వి నాగేందర్, చంద్రకళ, శివ,సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలలో "మేము సైతం"...

PONNURU RURAL
చలివేంద్రం
గుంటూరు జిల్లా

పొన్నూరు ఏప్రిల్ 28(ప్రజా పాలన ప్రతినిధి) :సేవా కార్యక్రమాలలో మేము సైతం అంటూ పొన్నూరు అర్బన్ పోలీసులు ఒక్క అడుగు ముందుకు వేశారు. వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ప్రజల సహకారంతో అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదురు నూతన చలివేంద్రాన్ని అర్బన్ సీఐ ఎం బాబి ప్రారంభించారు. ప్రయాణికుల వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని మరికొన్ని స్వచ్ఛంద సంస్థల వారు ప్రజలు దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అర్బన్ పోలీస్ సిబ్బంది, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంను పరిశీలించిన తహసిల్దార్

నరసాపురం, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం గ్రామ సచివాలయాన్ని తహసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయం సిబ్బంది పని తీరును పరిశీలించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రైతు భరోసా ద్వారా ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఆరా తీశారు. జగనన్న లేఔట్లలో ఇండ్ల నిర్మాణాలపై లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), విఆర్ఓ చిరంజీవి, సెక్రటరీ కె. రఘురాం లు పాల్గొన్నారు.

రద్దు చేసిన భారత పోస్టల్ డిపార్టుమెంటు యూనియన్స్ గుర్తింపును పునరుద్ధరించాలి: ఐ ఎఫ్ టి యు డిమాండ్

రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: సిపిఎం వారి సాహిత్యాన్ని కొనుగోలు చేసి చెల్లించిన 4935 రూపాయిలను ఆ ఆ పార్టీకి చందా ఇచ్చినట్లు చిత్రీకరించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినారని, అదేవిధంగా ఒక ట్రేడ్ యూనియన్ అయిన సీటుకి 50 వేల రూపాయలు విరాళం ఇచ్చారని కుంటి సాకులతో భారత పోస్టల్ డిపార్ట్మెంట్ లోని ఉద్యోగ సంఘాలు అయిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ మరియు అల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ యొక్క ప్రభుత్వ గుర్తింపును కేంద్రం రద్దు చెయడాన్ని ఐ.ఎఫ్.టి.యూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఇఫ్టూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏ వి రమణ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక వైఖరిని ఈ చర్యలు నిరూపిస్తున్నాయని అన్నారు. యూనియన్స్ గుర్తింపును రద్దు చేయడానికి కేంద్రం చూపిస్తున్న కారణాలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఇది ఉద్యోగ, కార్మిక హక్కులను హరించడమేనన్నారు. కావున వెంటనే పోస్టల్ డిపార్ట్ మెంటు లోని రద్దు చేసిన రెండు యూనియన్ల గుర్తింపును పునరుద్ధరించాలని ఇఫ్టూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదని తెలియజేశారు. అదేవిధంగా దేశం తరపున రెజ్లింగ్ లో పాల్గొనుటకు శిక్షణ తీసుకుంటున్న మహిళా రెజ్లర్ లపై కోచ్ లైంగికంగా దాడులకు పాల్పడుతూ వారిని లొంగదీసుకునేందుకు వేదించడాన్ని తీవ్రనేరంగా పరిగణించి వెంటనే విధులనుండి తొలగించి శిక్షించాలని కూడా ఇఫ్టూ ఉమ్మడి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఢిల్లీలో మహిళా రెజర్లు సాగిస్తున్న ఆందోళనకు కూడా ఇఫ్టూ ఉమ్మడి జిల్లా కమిటీ తరపు కమిటీ తరపున మద్దతు ప్రకటించారు.

ఈవిఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏలూరు, ప్రజాపాలన ప్రతినిధి : ఈవిఎం గోదాంను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక కలెక్టరేట్ లో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాడ్ భద్రపరిచే గోదాంను రెవిన్యూ శాఖ ఎన్నికల విభాగం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాడ్ గోదాంను క్షుణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం, వివిప్యాడ్ మిషన్ల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవిఎం గోదాం వద్ద ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాద్, సిబ్బంది కె. లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

విద్యార్థులను, విద్యవ్యవస్థలను బ్రష్టు పట్టిస్తున్న జగన్ ప్రభుత్వం

టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు – కూరపాటి హనుమంతరావు

పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఏప్రిల్ 28.(ప్రజాపాలన ప్రతినిధి.) విద్యార్థులను విద్యావ్యవస్థను బస్టు పట్టిస్తున్నారని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కొరపాటి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నర్సరావుపేట పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ బటన్ ల ముఖ్యమంత్రి మళ్లీ బటన్ నొక్కడానికి సిద్ధమయ్యాడని, వసతి దీవెన పేరుతో మళ్లీ బటన్ నొక్కుడు కార్యక్రమం చేపట్టి ప్రజల్ని మోసం చేస్తున్నాడన్నారు. విద్యార్థుల తరపున పోరాడటానికి, జగన్ ను ఇంటికి పంపడానికి టీడీపీ సిద్ధంగా ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును సర్వ నాశనం చేస్తున్నారని, టీడీపీ హయాంలో విద్యార్థులకు ఇచ్చిన డైట్ ఛార్జెస్, కాస్మోటిక్ ఛార్జెస్ లను తీసేసి వసతి దీవెన పేరుతో కొత్తగా ఇస్తున్నట్లు పేరు మార్చి ప్రచారం చేసుకుంటున్నారన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జస్ పెంచలేదని, తెలుగుదేశం హయాంలో హాస్టల్ విద్యార్థులకు 19,500 రూపాయలు ఇస్తే.. నేడు జగన్ రూ.15 వేలు ఇస్తున్నారని, ఐటీ అయితే పది వేలు ఇస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ అయితే 15 వేలు. డిగ్రీ, మెడిసన్ చదివే వారికి రూ.20 వేలు ఇవ్వడం అన్యాయం అని అన్నారు. టీడీపీ హయాంలో పేద విద్యార్థులకు పీజీ, డిగ్రీలు చదివించాం. పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ లేకుండా చేసింది ఈ జగన్ మోహన్ రెడ్డి కాదా అని అన్నారు. పేద విద్యార్థులు కేవలం డిగ్రీకే పరిమితమవ్వాలా? మీ బతుకులింతే, మీరు డిగ్రీ వరకు మాత్రమే చదవండని జగన్ పేద విద్యార్థులకు ఆంక్షలు విధించినట్లుందని ఎద్దేవా చేశారు.జగన్ విద్యార్థుల జీవితాలను రోడ్డున పడేశారని, ఎయిడెడ్ స్కూళ్లను మూత వేయించారని, మెర్జింగ్ పేరుతో దాదాపు 11 వేల స్కూళ్లు ఈ రాష్ట్రంలో మూతపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు ఏనుగంటి భార్గవ్ సాయి, పార్లమెంట్ కార్యదర్శి పఠాన్ అబ్దుల్ బాషా, కార్యనిర్వాహక కార్యదర్శి ఆలూరి సుధార్, నాయకులు బంగారు బాబు, ముత్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతి బహుజన రాజ్యాధికారంతోనే సాధ్యం

పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...

నంద్యాల (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారం సాధిస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని అన్నారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. నంద్యాలలో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్య క్రమం లో బహుజన రాజ్యాధికార సాధన వాలింటీర్స్ కు శిక్షణ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె. శివ భాగ్య రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారం ఉండాలని,ఎప్పుడు చూసినా రెండే కులాలు అధికారాన్ని చెలయిస్తున్నాయన్నారు. ఈ బేధాభిప్రాయాలు పోవాలని, ప్రతి ఎస్ సి, ఎస్ టి, బిసి కులాల వారు ముందుకు రావాలని అధికారాన్ని సాధించి ఎవరికి ఏం కావాలో ఏం చేయాలో వాటిని ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉండాలని తెలిపారు. కులాల జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి కూడా సమతా కులం పేరుతో రిజిస్ట్రేషన్ చేసి వారి రిజర్వేషన్ ఇవ్వాలన్నారు.దీని ద్వారా భవిష్యత్ లో కులం అనే వ్యవస్థే రూపు మారుతుందన్నారు. ఇవి అన్నీ నెరవేరాలంటే మనకంటూ ఒక మీడియా మాధ్యమం రావాలని మాస్టర్ కీ న్యూస్ ఛానల్ ని, ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక ను స్థాపించడం జరిగిందని ఇందులో ప్రతి ఒక్కరు భాగ స్వామ్యం కావాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమాన్ని నిర్వహించిన నంద్యాల పార్లమెంటు ప్రెసిడెంట్ సి హెచ్ వి. మల్లేశ్వరుడుని అభినందించారు. ఈ కార్యక్రమం లో కటికల. శివభాగ్యరావు తో పాటు నంద్యాల పార్లమెంట్ ప్రెసిడెంట్ సి హెచ్ వి. మల్లేశ్వరుడు,ఎపి .స్టేట్ ప్రెసిడెంట్ ఎ. బలరామ్, ఎ .పి .మీడియా ఇంఛార్జి జి .శ్రీనివాస రావు,ఎపి విద్యార్థి విభాగం ప్రెసిడెంట్ కె.వెంకట్, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన సోషల్ మీడియాలో ఉన్నంత వేగంగా ప్రజల్లో ఉండరు

బాపట్ల ప్రజాపాలన రూరల్ ఏప్రిల్ 28: దాదాపు పదేళ్లుగా నమ్మిన పార్టీ వెంటే ఉంటూ జగన్మోహన్ రెడ్డికీ అత్యంత ప్రియుడుగా వ్యవహరిస్తున్న పార్లమెంట్ ఎంపీ నందిగం సురేష్ ప్రస్తుతం ఈ నాయకుడు గురించి జిల్లాలో వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ పార్టీని నమ్ముకున్న కార్యకర్తను తన వద్ద ఉంచుకోవాలి అనే సిద్ధాంతంతో బాపట్ల పార్లమెంట్ ఎంపీగా పదవి దక్కిస్తే వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికిని నందిగామ సురేష్ వ్యవహార శైలి మారలేదని బాపట్ల ప్రజల గుసగుసలాడుకుంటున్నారు. అధికారం లోకి రాక మునుపు తాను ఎస్సీ బిడ్డను ఎస్సీలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూసుకుంటాను ఎస్సీలను తాను అభివృద్ధి చేస్తానంటూ నీతులు చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం పార్లమెంటు స్థాయి గ్రామాన్ని కూడా మరచి వివిధ పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే తిరుగుతున్నారని పలువురు ప్రజలు ఆయనను విమర్శిస్తున్నారు. బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ అనే వ్యక్తి ఎంపీ అయ్యాక బాపట్ల నగరాన్ని పూర్తిగా మరిచారని ఏదైనా ముఖ్య సభలు లేదా వివాహ వేడుకలు ఇతర సమావేశాలకు తప్ప బాపట్ల ఎస్సీ ప్రజలకే అందుబాటులో ఉండటం లేదని కొందరు చెవులు కోరుకొంటున్నారు. సోషల్ మీడియాలో ఉన్నంత ఉత్సాహం,శ్రద్ధ కాస్త బాపట్ల ప్రజల మీద కూడా ఉంటే బాగుంటుందని పలువురు విమర్శిస్తున్నారు. బాపట్ల పార్లమెంట్ స్థాయిలో నందిగామ సురేష్ ఉండి బాపట్ల కు ఎంతవరకు నిధులు కేటాయింపు చేయించారని కొందరు మాట్లాడుకుంటున్నారు. బాపట్ల ఎంపీ పార్టీ కార్యాలయం ఉండేది మాత్రం బాపట్ల పట్టణంలోని స్థానిక విజయలక్ష్మి పురంలో. ఆయన అందుబాటులో ఉండేది మాత్రం ఎల్లవేళలా విజయవాడ ఇతర పెద్ద నగరాలలో మాత్రమే ఆయన అందుబాటులో ఉంటాడని కొంతమంది తెలుపుతున్నారు. ఏదేమైనప్పటికీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి కాబట్టి ఆయన చూపు ఏ ఎస్. సి నగరం వైపు ఉంటుందో అని ప్రజలకు ఇదొక చర్చంసనీయమైంది. ఇక ఏమవుతుందో అందరు వేచి చూడాల్సిందే.

వాడవాడలా వేల్పుల రవికుమార్ జన్మదిన వేడుకలు

పెనుగంచిప్రోలు ఏప్రిల్ 28ప్రజాపాలన ప్రతినిధి వై స్సార్ సీపీ రాష్ట్ర నాయకులుబడుగు బలహీన వర్గా ల ఆశాజ్యోతి పేద బడుగు బలహీన వర్గాల నాయకు లు నిస్వార్ధపరుడు సమాజసేవే పరమావధిగా పని చేస్తున్నటువంటి వేల్పుల రవికుమార్ జన్మదినం సం దర్భంగా పెనుగంచిప్రోలు గ్రామములోని అమ్మవారి దేవస్థానం లోని చిరువ్యాపారుల ఆధ్వర్యంలో అలా నే సత్రం సెంటర్ వడ్డెర పల్లి లో యదవబజారులోని ముత్యాలమ్మ గుడివద్ద అలానే ఈశ్వరమ్మగుడి వద్ద తూర్పు బజార్ దళిత వాడ నందు మరియు వివిధ ప్రదేశాల లో వైస్సార్ సీపీ కార్యకర్తలు అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమములో పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పం చాయితీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఉపసర్పంచ్ బాడిశ పాపారావు మండల మహిళ సమాఖ్య అధ్య క్షురాలు కాకాని పద్మ . కృష్ణ బలిజ పూసలు కార్పొరే షన్ డైరెక్టర్ చెని కుమారి గోపయ్య,ముండ్లపాటి శ్రీ కాంత్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలలో జగన్ గెలవడం తధ్యం: మచిలీపట్నం ఇన్చార్జి మినిస్టర్ ఆర్ కే రోజా సెల్వమణి

మచిలీపట్నం టౌన్ ఏప్రిల్ 28 ప్రజాపాలన :ఎవరు ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన ప్రభుత్వ గెలుపును ఎవరూ ఆపలేరని, అర చెయ్యి అడ్డం పెట్టి సూర్యోదయాన్ని ఆపడం ఎవరి తరం కాదని, కృష్ణా జిల్లా ఇంఛార్జి మంత్రి అర్.కే.రోజా అన్నారు. శుక్రవారం జిల్లాకు కొత్త కలెక్టర్ రావడంతో కలెక్టర్ ను కలవడానికి వచ్చిన మంత్రి రోజా అనంతరం, జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు హౌసింగ్ తదితర విషయాలపై మంత్రులు మరియు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి, సమిష్టి శక్తి జగన్ ముఖ్యమంత్రి గా రావడం మన అదృష్టమని, పేద వారి కష్టాలు తమ కష్టాలు గా భావించి పేదలకు మెరుగైన ఆరోగ్యం ఉండాలని ఆరోగ్యశ్రీలో మూడు వేల ప్రోవిజినల్స్ తీసుకువచ్చారని, అలానే జిల్లాలోని ఒక మెడికల్ కాలేజీ కి ,17 మెడికల్ కాలేజీలు నిర్మాణం కిఅతి వేగంగా పనులు జరుగుతున్నాయి అని మంత్రి రోజా అన్నారు. బందరు నగర వాసుల చిరకాల కోరికైనా బందరు పోర్టు పనులు నెల రోజుల లోపే జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని, జగన్ అన్న మా నమ్మకం కార్యక్రమం ద్వారా ప్రజలందరూ ఖచ్చితంగా ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా మళ్లీ ఈ రాష్ట్ర ప్రజలు జగనన్న వన్స్ మోర్, నువ్వే మా ముఖ్యమంత్రి అని ప్రజలు అందరూ 2024 ఎన్నికలలో జగన్ ని గెలిపించేందుకు వేచి చూస్తున్నారని, జగన్ ముఖ్యమంత్రి గా వస్తే పాలనలో ప్రగతి, సంక్షేమం, భద్రత , మన రాష్ట్రానికి అందుతాయని మంత్రి రోజా అన్నారు.

రైతుల సంక్షేమం కోసం పాటుపడాలి

భీమవరం, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :సహకార సంఘాలకు నూతనంగా నియమించబడిన పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మనుగా ఎంపికైన కొలుపూరి గౌరీ, డైరెక్టరుగా ఎన్నికైన చికిలే విశ్వేశ్వరయ్య, మత్యపురి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మనుగా ఎంపికైన కురెళ్ళ కాశీ విశ్వేశ్వరరావు, డైరెక్టర్లు పాలా నెలబాలుడు, పోతుల లీలాకర్ లు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసినప్పుడే త్రిసభ్య కమిటీలకు మంచి పేరు వస్తుందని, సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమయ్యే దిశగా త్రిసభ్య కమిటీలు పనిచేయాలని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు మేలు జరిగిందని, తిరిగి నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు పూర్తిస్థాయిలో మేలు చేస్తున్నారని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇచ్చి రైతు అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన త్రిసభ్య కమిటీలు బాధ్యతగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వీరవాసరం మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, నూకల కనకారావు, కందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి [PARS]

డియర్ లీడర్స్

సిడబ్ల్యుసి మెంబర్స్, స్టేట్ కోఆర్డినేటర్స్,స్టేట్ కమిటీ,అధికార ప్రతినిధి, మరియు లీడర్స్.

- బహుజన రాజ్యాధికార సాధనకు (MAM) మామ్ సూత్రం తో ముందుకెళ్తున్న విషయం మీ అందరికీ తెలుసు
- ఈ (MAM)మామ్ సూత్రాన్ని అధిగమించడం కోసం 175 మంది వాలంటీర్స్ ను విద్య మరియు వయసుతో సంబంధం లేకుండా నియమిస్తున్నాం

ఒక్కొక్క వాలంటీర్ కు 25,000 రూపాయలు
రెండు నెలలు చెల్లించడం జరుగుతుంది

వాలంటీర్స్ చేయవలసిన పని

వారు రెండు నెలల కాలంలో చేయవలసిన పనులు

1. ఏ పార్టీలో లేని బహుజన నాయకుల పేర్లు ఫోన్ నెంబర్ ఇవ్వాలి.
2. పార్స్ ఆశయాలకి మద్దతుగా Minimum 500 సంతకాలు చేపించాలి.
3. 500 మద్దతు దారులలో కనీసం 5 గురిని ఇండిపెండెంట్ మీడియా ఓనర్ గా చేర్పించాలి.

సిడబ్ల్యుసి మెంబర్స్, స్టేట్ కోఆర్డినేటర్స్ , స్టేట్ కమిటీ, స్పోక్స్ పర్సన్స్ మరియు నాయకుల ఆధీనంలో పని చేయాలి.

డా.కె శివ భాగ్య రావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 29, ఏప్రిల్ 2023

ఓపెన్ యాక్సెస్ డెవలపర్లకిచ్చే రాయితీలు ఎవరు భరించాలి ?

విద్యుత్ డెవలపర్లకు ప్రభుత్వం రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలు కల్పిస్తే, అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించాలి. అయితే, ప్రభుత్వ విధానాలలో గాని, వాటికి అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి జారీ చేసిన రెగ్యులేషన్లలోగాని అలా స్పష్టం చేయకుండా దాటవేశాయి. దానితో ఆ భారాలన్నీ డిస్కాంలపై, అంటే వాటి వినియోగదారులపై పడుతున్నాయి. ఓపెన్ యాక్సెస్ కింద డెవలపర్లు ఇతరులకు అమ్మే విద్యుత్ లావాదేవీలతో డిస్కాంలకు, వాటి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేదు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఫిబ్రవరిలో ప్రకటించిన పవన, సౌర విద్యుత్ విధానాలలో ఆ ప్రాజెక్టుల డెవలపర్లు విద్యుత్‌ను డిస్కాంలకు, స్వంత వినియోగానికి, ఓపెన్ యాక్సెస్ కింద విద్యుత్‌ను ఇతరులకు అమ్ముకునేందుకు సంబంధించి అనేక రాయితీలను ప్రకటించింది. ఆ విధానాల స్థానంలో 2019 జనవరి మొదటి తేదీన రాష్ట్ర ప్రభుత్వం సౌర, పవన, సౌర పవన మిశ్రమ విద్యుత్ విధానాలను ప్రకటించింది. అంతకు ముందు ఈ ప్రాజెక్టులకు ప్రకటించిన రాయితీలను, ప్రోత్సాహకాలను, మినహాయింపులను ఉపసంహరిస్తూ, ప్రభుత్వం 2019 నవంబరు 18న 35వ నంబరు జీవో జారీ చేసింది. ఎ.పి డిస్కాంల క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, వాటి ఆర్థిక పరిస్థితిని పటిష్టం చేసేందుకు అమలులో ఉన్న విధానాలను ఆ విధంగా సవరించినట్లు జీవోలో ప్రభుత్వం పేర్కొంది. గత విధానాలకు అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి ఆనాడు చేసిన రెగ్యులేషన్లను సవరించాలని కోరుతూ డిస్కాంల తరపున ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ దాఖలు చేసిన అయిదు పిటిషన్లపై కమిషన్ 2020 మార్చిలో బహిరంగ విచారణ ప్రక్రియను చేపట్టింది. రాయితీలు, ప్రోత్సాహకాలను గతం నుండి అమలులోకి వచ్చే విధంగా ఉపసంహరించటాన్ని సవాలు చేస్తూ కొందరు డెవలపర్లు హైకోర్టు నుండి కమిషన్ విచారణపై స్టే పొందారు. ఆ తరువాత, 35వ నంబరు జీవో లో చేసిన సవరణలు ఆ తరువాత కాలంలో అమలులో ఉంటాయని, 2019 నవంబరు 18వ తేదీ తరువాత నెలకొల్పే పునరుత్పత్తి విద్యుత్ (ఆర్ఈ) ప్రాజెక్టులకు ఆ సవరణలు (ప్రోత్సాహకాలు, రాయితీల ఉపసంహరణ) వర్తిస్తాయని పేర్కొంటూ 2021 మార్చి ఒకటవ తేదీన 1వ నంబరు జీవోను ప్రభుత్వం జారీ చేసింది. 2015 విధానాలలో ప్రసార, వీలింగ్ ఛార్జీల మినహాయింపు, బ్యాంకింగ్ సదుపాయం (తమకు మిగులుగా ఉన్న విద్యుత్‌ను డిస్కాంలకు ఇచ్చి, కమిషన్ నిబంధనలలో పేర్కొన్న కాలంలో తిరిగి తీసుకొనటం లేదా కమిషన్ నిర్ణయించిన మొత్తాన్ని ఆ విద్యుత్‌కు పొందటం), పంపిణీ నష్టాల నుండి మినహాయింపు, ఇతరులకు అమ్మే విద్యుత్‌పై క్రాస్ సబ్సిడీ సర్చార్జి, అదనపు సర్చార్జి చెల్లింపు నుండి మినహాయింపు, వాణిజ్యపరంగా పనిచేయటం ప్రారంభమైన తేదీకి ముందు గ్రిడ్ లోకి పంపిన విద్యుత్‌ను బ్యాంకు చేసిన విద్యుత్‌గా పరిగణించటం, ఈ ప్రాజెక్టుల ఓపెన్ యాక్సెస్ జనరేటర్లు ఒక రోజు ముందు వీలింగ్ షెడ్యూలును ప్రకటించనవసరం లేదని, ఆ ప్రాజెక్టులు గ్రిడ్‌లో చేర్చిన విద్యుత్‌ను షెడ్యూలు చేసిన విద్యుత్‌గానే భావించాలని, ఓపెన్ యాక్సెస్ జనరేటర్లు వాస్తవంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను షెడ్యూలు ఉత్పత్తిగా పరిగణించటం ఆ రాయితీలు, ప్రోత్సాహకాలలో ఉన్నాయి. వాటి వల్ల తమకు సాంకేతికంగా సమస్యలు వస్తున్నాయని, ఆర్థికంగా భారాలు పడుతున్నాయని డిస్కాంలు తమ పిటిషన్లలో వివరించాయి. విద్యుత్ డెవలపర్లకు ప్రభుత్వం రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలు కల్పిస్తే, అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించాలి. అయితే, ప్రభుత్వ విధానాలలో గాని, వాటికి అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి జారీ చేసిన రెగ్యులేషన్లలోగాని అలా స్పష్టం చేయకుండా దాటవేశాయి. దానితో ఆ భారాలన్నీ డిస్కాంలపై, అంటే వాటి వినియోగదారులపై పడుతున్నాయి. ఓపెన్ యాక్సెస్ కింద డెవలపర్లు ఇతరులకు అమ్మే విద్యుత్ లావాదేవీలతో డిస్కాంలకు, వాటి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేదు. ప్రభుత్వమే ఆ భారాల మొత్తాన్ని భరించాలని రెగ్యులేషన్లను సవరించి, అమలు చేయాలని కోరినా, గత కమిషన్ పట్టించుకోలేదు. డిస్కాంల పిటిషన్లపై ఆరు సార్లు లిఖిత పూర్వకంగా మేము దాఖలు చేసిన నివేదనలలో ఈ అంశాన్ని వివరంగా లేవనెత్తినా, ప్రస్తుత కమిషన్ కూడా దానిని పట్టించుకోలేదు. రాయితీలు, ప్రోత్సాహకాల ఉపసంహరణ 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పిన ప్రాజెక్టులకు వర్తిస్తుందని ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టుకు సమర్పించామని, ఆ కేసు ముగిసిందని డిస్కాంల తరపు సీనియర్ న్యాయవాది పి.శివరావు కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ నెల 21న ఇచ్చిన ఉత్తర్వులో కమిషన్ డెవలపర్లు, వారి సంఘాలు చేసిన నివేదనలను, డిస్కాంలు చేసిన వాదనలను పొందుపరిచింది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా మేము చేసిన వివరమైన లిఖిత పూర్వక నివేదనలను పూర్తిగా విస్మరించి, గత నెల 15న జరిగిన బహిరంగ విచారణలో బ్యాంకింగు సదుపాయం కొనసాగించాలని డిస్కాంలు ప్రతిపాదించటంపై మౌఖికంగా మేము గట్టి అభ్యంతరం తెలపడాన్ని, బ్యాంకింగు సదుపాయాన్ని ఉపసంహరించాలని కోరటాన్ని మాత్రమే కమిషన్ తన ఉత్తర్వులో పొందుపర్చింది. ఆ రోజు బహిరంగ విచారణలో ఇతరులెవరూ వాదనలు చేయలేదు. బ్యాంకింగు సదుపాయం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులకు సంబంధించి డిస్కాంల నివేదనలను తగు సమయంలో నియంత్రణ ప్రక్రియ ద్వారా సమగ్ర డీవియేషన్ సెటిల్మెంట్ రెగ్యులేషన్‌ను జారీ చేసేటపుడు పరిగణిస్తామని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. బ్యాంకింగు సదుపాయాన్ని ఉపసంహరించాలన్న నివేదనను అంగీకరించటం లేదని పేర్కొంది. విచారణ సందర్భంగా పై రాయితీలు, ప్రోత్సాహకాల ఉపసంహరణ 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పే ప్రాజెక్టులకు వర్తిస్తుందని ఉత్తర్వు ఇవ్వాలని డిస్కాంల న్యాయవాది కోరగా, దానికి వేరే పిటిషన్ దాఖలు చేయాలని చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి చెప్పారు. కమిషన్ విచారణ జరుపుతున్న పిటిషన్లు దాఖలు చేసింది అందుకోసమేనని శివరావు స్పష్టం చేశారు. అయితే, కమిషన్ తన ఉత్తర్వులో ఆ విధంగా ప్రోత్సాహకాల ఉపసంహరణ అమలులోకి వస్తుందని పేర్కొనలేదు. పైగా, డిస్కాంలు కోరినట్లు 2005, 2006 నాటి రెండవ నంబరు రెగ్యులేషన్లను సవరించాల్సిన అవసరం లేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. ప్రభుత్వ విధానాల ప్రకారం రెగ్యులేషన్లు చేస్తున్న, వాటిని కొనసాగిస్తున్న కమిషన్ ప్రభుత్వ విధానాల ప్రకారమే పై విధంగా ప్రోత్సాహకాలు, రాయితీల ఉపసంహరణ అమలుకు కూడా నిబంధనలను సవరిస్తూ ఉత్తర్వులనీయాలి. తనంత తాను అలా ప్రోత్సాహకాలను కల్పించటానికి, ఉపసంహరించటానికి కమిషన్‌కు అధికారం లేదని ఆచరణ నిర్ధారిస్తున్నది. ప్రభుత్వం అలా రాయితీలను కల్పిస్తూ విధానాలను ప్రకటించినపుడు, అందుకయ్యే ఆర్థిక భారాన్ని డిస్కాంల వినియోగదారులపై మోపకుండా ప్రభుత్వమే భరించాలని కూడా కమిషన్ స్పష్టం చేయాలి.

ముదిరాజుల గమనం ఎటువైపు...?

తెలంగాణరాష్ట్రంలో ఎన్నికలు దగ్గం పడుతున్న తరుణంలో సాక్ష్యాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వివిధ ప్రదేశాలలో తలపెట్టిన పార్టీ బహిరంగ సమావేశాలలో మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 9.91శాతం జనాభా కలిగిన షెడ్యూల్డ్ తెగల కులాలకు రిజర్వేషన్స్ 6 నుండి 10 శాతం పెంచుతామని,అలాగే14.46 శాతం జనాభా కలిగిన మైనారిటీలకు 4 నుండి 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని హామీలనివ్వడం జరిగింది.15.45 శాతం జనాభా కలిగిన ఎస్సీ కులాలకు 15శాతం రిజర్వేషన్స్ లభిస్తున్నప్పటికీ అందులోని చాలా ఉపకులాలకు రిజర్వేషన్స్ విషయంలో అన్యాయం జరుగుతుందని,అందుకే వర్గీకరణ చేపట్టాలని కేంద్రప్రభుత్వంతో జరుగుతున్న రాజకీయపరిణామాలు తెలియనివి కావు.అలాగే కేంద్రప్రభుత్వం 10శాతం జనాభా కలిగిన ఉన్నతకులాలలోని వెనుకబడినవారికి ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో 10శాతం రిజర్వేషన్స్ కల్పిస్తే, రాష్ట్ర ప్రభుత్వం సైతం అమలు పరుస్తుంది. రాష్ట్రంలో చివరి అసెంబ్లీసమావేశాలలో మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ బీసీ-ఏ లోని అత్యంత వెనుకబడిన వాల్మీకిబోయ, బేధార్, కిరాతక,పెద్ద బోయ,నిశాది, చుండువాళ్ళు,తలయారి,కైతి లంబాడా, మధుర,చమర్,మాలి లాంటి 11కులాలను ఎస్టీ జాబితాలలోకి మార్చాలని తీర్మానంచేసి కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపామని అసెంబ్లీసాక్షిగా చెప్పడం అందరికీ తెలిసిందే.దీనినిబట్టిచూస్తే ఓటుబ్యాంకు రాజకీయాలలో కులాల రిజర్వేషన్స్ అంశాన్ని ఎలా తెరపైకి తెస్తున్నారో అర్థంగాకమానదు. తెలంగాణ నూతనరాష్ట్రం ఏర్పడ్డాక సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శాసనసభసాక్షిగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినది ముదిరాజ్ కులమని,అలాగే ముదిరాజు అమ్మపాలు తాగాను,ఈ కులానికి మేలుచేసి అమ్మరుణం తీర్చుకుంటానని ప్రకటించడం అందరికీ తెలిసిందే.కానీ దాదాపు రాష్ట్రజనాభాలో 14.02 శాతంతో దాదాపు 55లక్షల జనాభా కలిగిన ముదిరాజులను కేవలం ఓటుబ్యాంకుగా ఉపయోగించుకున్నారే తప్ప,జరగాల్సిన న్యాయం జరగలేదని చెప్పడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.ఎందుకంటే 119 శాసనసభ సభ్యులలో ఒకరు ఈటల రాజేందర్ గారు(ఆయనపై కక్ష్యగట్టినతీరు అందరికీ తెలిసిందే) అలాగే 40మంది కలిగిన శాసనమండలి సభ్యులలో బండ ప్రకాష్ గారు మరొకరు.(అదికూడా రాజ్యసభ నుండి దింపి ఆ పోస్టులో కల్వకుంట్ల కవితగారిని అక్కడికిపంపి ఇక్కడ ఇచ్చారు) ఒకవేళ వాస్తవంగానే ముద్దిరాజులపై ప్రేమతో ఇచ్చారనుకుంటే ఆ స్థానాన్ని అలాగే ఉంచి,ఇక్కడ ఇంకొక ముదిరాజు సామాజికవర్గానికి చెందినవ్యక్తికి ఇవ్వవచ్చు కదా ? ఇంకెవరు కనబడలేదా ?అధికారపార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులకే ఇవ్వాలనుకుంటే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక బాధ్యతలు వహించిన ముదిరాజులు లేరా ? లేదా సీనియర్ మేధావివర్గం గుర్తుకురాలేదా ? అంటే ఇక్కడ కక్ష్యపూరితంగానే ఈ సామాజికవర్గంపై వ్యవహరిస్తున్నతీరు యావత్తు ముదిరాజ్ వర్గం గమనిస్తుండడం

119 శాసనసభ్యులు కలిగిన శాసన సభలలో 16 నుండి 20 మందిసభ్యులు,40మంది కలిగిన శాసనమండలీలో 6మంది సభ్యులు,పార్లమెంటు (లోకసభ మరియు రాజ్యసభ)లో 10 నుండి 12మంది సభ్యులు,హైదరాబాద్ మినహా 32 జిల్లాపరిషత్తు చైర్మన్ లలో కనీసం 4గురు,594 మండలపరిషత్తు చైర్మన్ స్థానాలలో 83మంది ఇలా జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ స్థానాలలో జనాభా ప్రాతిపదికనా ముదిరాజులకు రావాల్సినపదవులు వారిసంఖ్యను చూస్తే ముదిరాజులకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థమవుతుంది. ముదిరాజులు విద్యా,ఉద్యోగ,ఆర్థిక,సామాజిక,రాజకీయంగా వెనుకబడడానికి అగ్రకులాలు ఒకకారణమైతే,ఐక్యతలేమి మరియు పటిష్టమైన నాయకత్వలేమి అనేవి స్పష్టంగా కనిపిస్తున్నాయి.రాష్ట్రంలో రాజకీయపార్టీల కారణంగా పార్టీలకనుగుణంగా పదులసంఖ్యలో సంఘాలు ఏర్పడి,పార్టీ అధిష్టాన సలహా, సూచనలమేరకు పనిచేస్తూ, రాజకీయపార్టీల వలే సంఘాలమధ్య అంతరుధ్యం ఏర్పడడంతో ముదిరాజ్ ప్రజానికంలో విశ్వసనీయతకోల్పోయి యావత్ జాతి వెనుకబాటుతనానికి కారకులవుతున్నారని చెప్పడంలో నిజంలేకపోలేదు. ముదిరాజులందరూ ఏకమైతే "అసలుకే ఎసరు వస్తుందని" భావించిన రాజకీయపార్టీలుసైతం ఆ సామాజికవర్గంపై "విభజించు - పాలించు" అనే ధోరణితో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తుంది. ఏ కులంలోనైనా సంఘాలనేవి రాజకీయపార్టీలకతీతంగా ఉంటూ,ఆ సామాజికవర్గానికి దక్కాల్సిన హక్కులను పొందటానికి విభిన్న కార్యక్రమాలుచేస్తూ ఆకులంలో ఎక్కడ ఏ సమస్యవచ్చినా వెంటనే బాధితులకు మేమున్నామని భరోసానిస్తూ,సమస్యను పరిష్కరిస్తూ,రాజకీయనాయకులను తయారుచేసే ఉత్పాదితకేంద్రాలుగా పనిచేయాల్సిన అవసరం ఉంటుంది.రాజ్యాంగబద్ధంగా,జనాభాప్రాతిపదికన ఆయా సామాజికవర్గ నాయకులను రాజకీయపదవులను అధిరోహించడానికి కృషిచేయాల్సిన అవసరం ఉంటుంది.ఒకవేళ సంఘంలోని సభ్యులకే రాజకీయవకాశాలు వచ్చి పదవులు వరించినప్పుడు సంఘబాధ్యతలను మరొకరికి అప్పగించి,అంతర్గతంగా తన సామాజికవర్గానికి మేలుకోరుతూ ప్రజలందరినీ సమానదృష్టిలో చూస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది.అలాగే కులసంఘనాయకుడు తనకులంలో రాజకీయాలంటే ఆసక్తికలిగే తమసభ్యులకు శిక్షణలుగావించి రాజకీయపార్టీలపై ఒత్తిడితెచ్చి తమవారికి అవకాశాలు కల్పించి అవకాశాలున్నచోట పార్టీలకతీతంగా తమవారిని గెలిపించి,చట్టసభలలోకి పంపించి తమ సామాజికవర్గ అభివృద్ధికి వారితో పనిచేయించుకోవాలి.కానీ ముదిరాజు సామాజికవర్గంలో పుట్టగొడుగుల్లా సంఘాలు ఏర్పడుతూ,అధ్యక్షులలో మార్పు ఉండకపోగా రాజకీయపార్టీలకు అనుబంధసంస్థలుగా పనిచేస్తూ అధికార,ప్రతిపక్షపార్టీల వలే ఒకరిపైమరొకరు ఆరోపణలు, ప్రతిఆరోపణలు చేసుకుంటూ తమ సామాజికవర్గ ఐక్యతను దెబ్బతీస్తూ 'పలువురిలో పలచన అయ్యేలా' చేస్తూ ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితమయ్యేవిధంగా పనిచేస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. 1970లో అనంతరామన్ కమిషన్ వెలువడినప్పటి నుండి ముదిరాజులకు రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందని గ్రహించి ఎన్నో పోరాటకార్యక్రమాల అనంతరం 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో జీవో నంబర్ 15 ద్వారా ముదిరాజులను బిసి-డి నుండి బిసి-ఏ లోకి కలపడం జరిగింది.కానీ కొన్ని మాసాలకే బిసి-ఏ లోని కొన్నికులాలు అభ్యంతరం వ్యక్తపరుస్తూ హైకోర్టును ఆశ్రయించడం ముదిరాజులతరఫున సరైన వాదనలు వినిపించకపోవడంతో,సుప్రీంకోర్టును ఆశ్రయించి పుష్కరకాలంపైగా 13సంవత్సరాలపాటు ముదిరాజులను విద్యా,ఉద్యోగ,ఆర్థిక, సామాజిక, రాజకీయంగా దెబ్బతీయడం చివరకు న్యాయస్థానంలో అలుపెరగనిపోరాటం చేయగా అక్టోబర్ 11,2022 న సుప్రీంకోర్టు ధర్మాసనం బీసీ కమిషన్ కు పంపుతూ,ఈ అంశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి,ఆయా కులాలతో చర్చించి,విశ్లేషించి ఈసమస్యకు శాశ్వత పరిష్కారమార్గం చూపుతూ,నాలుగువారాల గడువులోపు రాష్ట్రప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశిస్తే నేటికీ ఏడుమాసాలకు చేరువవుతున్నకూడా దానిపై స్పందించక పోవడం వెనుకాలగల అంతర్యం ఏమిటో ఎవరికి అర్థంకాని పరిస్థితి. ఇదిలాఉంటే 6 జీవో రద్దువల్ల ముదిరాజులలోని మత్స్యకారులకు సభ్యత్వాలు ఎండమావిలా తయార య్యాయి. దీనికితోడు ముదిరాజులకున్న చెరువులపై దాడి,లూటీలుజరిగి కేసులు,కోర్టులంటూ ఎంతో ఆర్థిక మనోవేదనకు గురవుతున్నప్పుడు పట్టించుకునే నాధుడేకరువయ్యాడు. ఇదిగాక ముదిరాజు దేవాలయాల పెద్దమ్మగుడి ప్రహరిగోడల కూల్చివేతలు,విడిసిల ద్వారా గ్రామ బహిష్కరణలు గావించడం,ముదిరాజు మహిళలపై హత్యాచారాలు జరగడం,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలున్నాయి.వీరందరికీ న్యాయం జరిగేదేలా ? ఇకపోతే ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న ముదిరాజ్ సాహిత్యం భవిష్యత్తుతరాలకు అందకుండా ప్రణాళికయుతంగా కనుమరుగుచేయడానికి ప్రయత్నాలను ముబ్బరంగా కొనసాగిస్తున్నారు.అలాగే సమాజాభివృద్ధిలో కీలక బాధ్యతలు వహించి,ఆదర్శప్రాయాలుగా నిలిచిన మహనీయుల చరిత్రను కేవలం ముదిరాజు సామాజికవర్గానికి చెందడం మూలంగానే తీసుకురాలేకపోతున్నారని తెలుస్తుంది.ఇలా ముదిరాజుకులంపై అగ్రకులాలు,ప్రభుత్వాలు కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నప్పుడు ముదిరాజుసంఘాలు వీటి విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నాయో అర్థంకాని పరిస్థితి. "పోరాడితే పోయేదేమీలేదు-బానిస సంకెళ్ళు తప్ప" ఏ సమస్యకైనా సంఘటితమై పోరాటం చేసినప్పుడే పరిష్కారం లభిస్తుంది.అంతేగాని అమాయకప్రజలను ఆసరాగాచేసుకుని రాజకీయాలుచేసి జాతికి ద్రోహంచేయడం సరైనపద్ధతి అనిపించుకోదు.అంటే ఇక్కడ యావత్తు ముదిరాజుసమాజం ఐక్యమత్యమై ఒక్కత్రాటిపైకి వచ్చి,జాతికి ద్రోహంచేసే నాయకులను ఎండగడుతూ,సమస్యల పరిష్కారాలకై పోరాటాలుచేసినప్పుడే సమస్యలు తీరుతాయి.ఈ క్రమంలోనే చైతన్యంకలిగి ముదిరాజులకు రావాల్సిన న్యాయమైన హక్కులను సాధించుకోవడానికి దోహదపడుతుంది.అంతేగాని "ఎవరో వస్తారు- ఏదో చేస్తారని" మౌనంగా కూర్చుంటే జరిగేది శూన్యం అని ప్రతిఒక్కరు గ్రహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల హడావిడి కనిపిస్తుంది.అందుకే యావత్తు ముదిరాజు సామాజికవర్గం బీసీకమిషన్ మరియు ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చే కార్యక్రమాలు గావించి ఎన్నికలముందే జీవో నెంబర్ 15 అమలుపరిచేవిధంగా కార్యచరణగావించి పోరాటాలఫలితంగా విజయం సాధించినప్పుడే చట్టసభలలో, స్థానికసంస్థలలో జనాభా ప్రాతిపదికలో మనవాట మనం పొందడానికి దోహదపడుతుంది.కావున ప్రతిఒక్కరు ఆదిశగా అడుగులువేసి శాంతియుతంగా ఉద్యమాలు చేసి,న్యాయపరంగా హక్కులు, అవకాశాలు పొందాలని ఆశిద్దాం.

డా.పోలం సైదులు ముదిరాజ్,
9441930361.

మేము నిలబడగలం!

అవునులే
నేటి విద్యార్థుల్ని
రేపటి పౌరులుగా నిలబెట్టే వాళ్లం కదా
కూర్చునేందుకు మాకు కుర్చీలెందుకులే
రకరకాల పేర్లతో నెల నెలా
ఎంతో కొంత మా పచ్చుదనాన్ని
లాగేసుకుంటూనే వున్నారు
ఒక పక్క ఒరిగి సగం విరిగిన కుర్చీలని
లాగేసుకోవటం మీకో లెక్కా..!?

అయినా
నిలబడి పాఠాలు చెప్పటంలో
మా తరువాతే ఎవరైనా
ఒక జాతిని నిలబెట్టేవాళ్లం కదా
ఒక పౌరసమాజాన్ని ప్రతిష్టించేవాళ్లం
ఎప్పుడు కూర్చోవాలో ఎప్పుడు నిలబడాలో
మీకంటే మాకే బాగా తెలుసు
నరాలు తెగేలా బోధించీ బోధించీ
కడుపులో పేగులు కదిలేలా అరిచీ అరిచీ
అదీ ఏ రాతపూతల కోసమో
అలసిసిన దేహాన్ని కాసేపు అలా కుర్చీలో
కుదేస్తాం
మీలెక్క మేమేమీ కుర్చీల కోసం
కుస్తీలు పట్టేవాళ్లం కాదులెండి
కుర్చీని బల్లిలా అంటి పెట్టుకుని
ఐదేళ్ల దాకా ససేమిరా దిగిపోమని
మొరాయించేటోళ్లం కాదులెండి!

అయినా మీ కళ్లకు
పనీపాటా మానేసి
కునికిపాట్లు పడే కుర్చీలు కనిపించవు
చేయాల్సిన ప్రజల పనుల్ని వాయిదా వేసి
నిద్రబల్లలుగా మారిన కుర్చీలు కనబడవు
ఉన్నఫళంగా ఎటూ కదలకుండా
ఏళ్ల తరబడి పదవిలో జోగాడే కుర్చీలు
కనబడవు
ప్రజల పట్ల బాధ్యత మరిచి
కుర్చీల కోసమే కుమ్ములాడుకునే
వ్యవస్థా కనబడదు

కూర్చున్నా నిలబడ్డా
నిలువునా మంచులా కరిగినా
నిప్పులా తగలబడినా
ఒక దేశాన్ని నిర్మించి నిలబెట్టే
బోధించే జాతి మాది
మా కుర్చీలే కనిపిస్తాయి మీకు

అయినా
మా ఒంట్లో రక్తాన్నీ నరాల్నీ
లాగేసుకుంటున్నవాళ్లకు
మా ముడ్డి కింద కుర్చీలని
లాగేసుకోవటం ఒక లెక్కా
ఒక జాతినీ ఒక నీతినీ
ఒక దేశాన్నే నిలబెట్టేవాళ్లం

మేము నిబడలేమా
అయ్యా మా కుర్చీలు లాగటానికి ముందు
ప్రజల సంక్షేమాన్ని మరిచి గురకపెట్టే
మీ కుర్చీల గురించి కాస్త ఆలోచించండి!

(టీచర్లకు కుర్చీలు తీసెయ్యాలన్న ఇటీవలి ఒక వార్త చూశాక)

- చిత్తలూరి

చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంది: మాజీ ఎమ్మెల్యే రావి

గుడివాడ : టిడిపి పాలనలో రాష్ట్రంలో ఎంతో సుభిక్షంగా ఉందని, చంద్రబాబు హయంలో రాష్ట్రం అభివృద్ధి పధంలో పయనిస్తే, నేడు రాష్ట్రం అప్పుల ఉభిలో కురుకుపోయిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక 3వ వార్డులోని రాజేంద్రనగర్‌లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా రావి మాట్లాడుతూ రాష్ట్రం నేడు కిష్టమైన పరిస్థితిలోకి వెళ్ళిందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రని దొచుకుతింట్టు ప్రజల సమస్యలను గాలికి వదిలి వేశారన్నారు. రైతులు, సమాన్య ప్రజలు నేడు పేరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, బస్సు, కరంటు, చార్జీలు విపరితంగా పేరిగిపోయన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని విధలుగా అభివృద్ధిలో నడిచేందన్నారు. గుడివాడలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఇప్పటికే వేల కోట్లు దొచుకునరన్నారు. 20 సం॥ల కొడాలి పాలన ఏవిధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవలన్నారు. నాకు ఒక్క ఆవకాశం ఇస్తే ప్రజలకు ఉపయోగ పడేలా పనిచేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, టిడిపి వాణిజ్య విభాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొకవరపు సునీల్, గుడివాడ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, మాజీ కౌన్సిలర్లు పొట్లూరి కృష్ణరావు, శొంఠి రామకృష్ణ, వసంతవాడ దుర్గారావు, నాయకులు పోలాసి ఉమా,యార్లగడ్డ సుధారాణి, మాదల సురేష్‌బాబు, పంద్రాజు సాంబయ్య, కంభంపాటి రవి, పూర్ణబ్రహ్మం, మెరగుమాల బ్రహ్మయ్య, షేక్ జానీషరీఫ్, నెరుసు కాశీ, తదితరులు పాల్గొన్నారు.

నిజమైన సేవాకుడు ఆర్‌కెకి అవార్డులు మరీంత ప్రొతహన్నిస్తాయి

గుడివాడ : నిజమైన సేవాకుడు గుడివాడలో ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమలు నిర్వహించి డాక్టరెటును సాధించిన జనసేన రామకృష్ణ(ఆర్.కె) నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవరత్న పురస్కర్ అవార్డు రావడం పట్ల పట్టణంలోని పలువురు ఆర్‌కెను అభినందించారు. శుక్రవారం జనసేన అర్‌కెను పట్టణంలోని పలువురు అభినందలు అందజేశారు. గురువారం జనసేన నేత ఆర్‌కెకు విశాఖపట్నంలో విశాఖ రత్న కళా పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవారత్న పురస్కార అవార్డును అందజేశారు. ఈ సందర్బంగా జనసేన నాయకలు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, గంటా అంజి, దివిలి సురేష్, చరణ్‌తేజ్, నాగసాయిలు మాట్లాడుతూ గుడివాడ జనసేన అర్‌కెకు రాష్ట్ర వ్యాప్తాంగా మంచి పేరును సాధించుకోవడం అభినందనీయమాన్నారు. ప్రతి వ్యక్తిలోను దేవుడిని చూసిన విధంగా ఆర్‌కె ఇప్పటికే అన్నదానలు, రక్తదానలు, పేదలకు అహరం అందిచడంతో పాటుగా చనిపోయిన వ్యక్తులకు దహన సంస్కరాలు, విద్యార్థులకు ప్రొతహాలు, రొడ్లుపై ఉన్న గొతలను పూడ్చడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమలు అందిచే మా అర్‌కెకు ఈ ఆవార్డు రావడం గుడివాడకే గర్వకారణమన్నారు.

వేమ ఆధ్వర్యంలో ఘనంగా డొక్కా సీతమ్మ వర్ధంతి

పి. గన్నవరం ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి :శుక్రవారం ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ 114వ వర్ధంతి సందర్భంగా మండల ఉపాధ్యక్షులు తిక్క సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీ. గన్నవరం డొక్కా సీతమ్మ వారధి వద్ద విగ్రహానికి, ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యా జి వేమా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ చీకర మిల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డాల వెంకటేశ్వరరావు, యువ మోర్చా మండల అధ్యక్షుడు పేరా గొల్ల కోటి సూర్యనారాయణ, యువ మోర్చామండల ప్రధాన కార్యదర్శి పే బత్తుల మణికంత, యువ మోర్చా మండల కార్యదర్శి తిక్క నాగభూషణం అడబాల శ్రీను తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

దళిత ద్రోహి అరుణ్ కుమార్: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య శుక్రవారం నాడు ఉదయం ఎమ్మె ల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండి స్తూ తన కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడు తూఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక మన రాష్ట్రంలో ద ళితులకు జరిగిన అనేక అన్యాయాల గురించి నారా చంద్రబాబునాయుడు అడిగిన ప్రశ్నలకు జవాబు చె ప్పే దమ్మ్ముంటే జగన్ రెడ్డి జవాబు చెప్పి ఉండేవాళ్లు.ఆ ప్రశ్నలకు ఆయనదగ్గర జవాబులు లేనందు వల్లే ద ళితుల చేత్తో దళితుల కన్ను పొడిపించేందుకుగాను మిమ్మల్ని ఉసికొల్పి మాట్లాడించారన్న వాస్తవాన్ని ముందుగా మీరు అర్థం చేసుకోవాలి మిస్టర్ అరుణ్ కుమార్ అని వ్యంగస్త్రాలు సంధించారుమీ స్థాయి మ రిచి గౌరవ ప్రతిపక్ష అధినాయకుడిపై చాలెంజ్ లు వి సరడం ఆకాశం మీద ఉమ్మేసే ప్రయత్నం లాంటిద న్నారుచంద్రబాబు నాయుడు నందిగామ రోడ్ షో లో జన ప్రభంజన సునామీని చూసి మీరు నోరు తెరవ డం తప్పు చేసింది ఏమీ లేదన్నారుదొడ్డిదారిన వచ్చిన ఎమ్మెల్సీ పదవిని కాపాడుకోవడం కోసం దళితులకు ఎంతో ప్రయోజనం కలిగించే 27 గత తెలుగుదేశం ప్ర భుత్వం పథకాలను ఆపేసి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ని ధులను తన సొంత ఓటు బ్యాంకు పథకాలకు వాడు కుంటున్న జగన్ రెడ్డికి వత్తాసు పలుకుతున్న అరుణ్ కుమార్ చరిత్రలో దళిత ద్రోహిగా మిగిలిపోతారన్నా రుమీరు చరిత్రలో దళిత ద్రోహిగా మిగలకూడదని ని జంగా భావిస్తే తక్షణమే గత ప్రభుత్వం నడిపిన 27 ప థకాలను తిరిగి ప్రారంభించండి అలాగే ఇప్పటివరకు సొంత పథకాలకు వాడుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఆ వర్గాలకు తక్షణమే కేటాయించండన్నా రుచదువుకున్న నేరానికి మాట్లాడేటప్పుడు భాషలో కాస్తంత సంస్కారం ఉండేలా చూసుకోండని హితవుపలికారు.

డ్వాక్రా సిబ్బంది, బ్యాంకు అధికారులు, డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

కంచికచర్ల ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి:మండలం లోని పెండ్యాల గ్రామంలో శాసనసభ్యులు మొండి తోక జగన్ మోహన్ రావు ఇటీవల పర్యటించిన ప్పుడు పలువురు డ్వాక్రా మహిళలు ఆయనను కలిసి తమ పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు కొంత కట్ అవుతున్నాయని మరియు కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయాలపై శుక్రవారం పెండ్యాల గ్రామంలోని ఆర్.బి.కె ఆవరణలో బ్యాంకు అధికారులు – డ్వాక్రా సిబ్బంది – డ్వాక్రా మహిళలతో శాసనసభ్యులు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రత్యేక సమావేశం నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళల పొదుపు సంఘాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల రుణాలు – చెల్లింపులు విషయాలపై సభ్యులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బుక్ కీపర్ లపై ఉందని తెలిపారు. ముందు గా బ్యాంకు అధికారులతో మాట్లాడి సంబంధిత ఖా తాల పూర్వపరాల సమాచారాన్ని మహిళలకు వి వరించారు. పొదుపు సంఘాలను బలోపేతం చేస్తూ లాభాల బాటలో పయనించే విధంగా వారిని వ్యా పా రవేత్తలుగా తీర్చిదిద్దే క్రమంలో వారి ఆధ్వర్యంలోనే జగనన్న మహిళా చేయూత మార్ట్ లను కూడా ఏర్పా టు చేయడం జరిగిందన్నారు, ఆ మార్ట్ ఏర్పాటుకు మహిళల పొదుపు సంఘాల్లో కొంత భాగం మూలని ధిని పెట్టుబడిగా పెట్టి వచ్చిన లాభాలను మరలా ఆ పొదుపు సంఘాల మహిళలకే చెల్లించడం జరుగు తుందన్నారు.అదేవిధంగా పొదుపు సంఘాల రుణా లకు సంబంధించి బ్యాంకు ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరె న్స్ ల రూపంలో చిన్న మొత్తంలో సంవత్సరానికి ఒక సారి పొదుపు సంఘాల ఖాతాల్లో నుంచి కట్ అవు తాయని అధికారులు వివరించారు. అనంతరం మ హిళలు బ్యాంకుకు ఎంత చెల్లిస్తున్నారో పూర్తిస్థాయి అవగాహన బ్యాంకర్లు కల్పించాలన్నారు పొదుపు సంఘాలకు సంబంధించి బుక్ కీపర్లు, సీసీలు, ఏపీఎం లు ఏమైనా లంచాలను డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని మహిళలకు ఎమ్మెల్యే సూచించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, ఏపీఎం భా స్కర్, వేల్పుల రమేష్, పొదుపు సంఘాల లీడర్లు తది తరులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు

కంచికచర్ల ఏప్రిల్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని పెండ్యాల గ్రామంలో గల అంగన్ వాడి ప్రీ ప్రైమరీ స్కూలు ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశా రు .ముందుగా అంగన్వాడి కేంద్రంలోని వంటశాలను పరిశీలించి, మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా అనే విషయాలను సిబ్బందిని ఆరా తీశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మా ర్చి, బాల్య దశ నుంచి విద్యార్థులకు పౌష్టికాహారం, మె రుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని తెలి పారు. అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్స్ లోని పిల్లలకు విద్యపై ఆసక్తి పెరిగేలా ప్రత్యేక కిట్లను అందజేస్తూ ఆ ట పాటలతో కూడిన ప్రాథమిక విద్యను బోధించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు అద్దె గదుల్లో కొనసాగుతున్న అంగ న్వా డి కేంద్రాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తూ కొత్త రూ పు తీసుకువచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం పీపీ మలక్ బషీర్, కరీముల్లా, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా సమావేశం

అమలాపురం ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి :అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఇరు శాఖల కన్వెర్జెన్సీ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హి మాన్సు శుక్లా ఇరు శాఖల అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశగా స్త్రీ శిశు సంక్షేమం,వైద్య ఆరోగ్య గ్రామ వార్డు సచివాలయ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని 0 -6 మధ్య వయసు గల చిన్నారులు 10-19 మధ్య వయసుగల కిషోర్ బాలికలు మరియు గర్భిణీలు గణాంకాలు సేకరించి రక్తహీనత పోషకాహార లేమిని గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు చేపడుతూ నిర్దేశిత లక్ష్యా లు చేరుకోవాలన్నారు అదేవిధంగా చిన్నారుల ఆధార్ నమోదు సచివాలయ అధికారుల ద్వారా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఇరుశాఖల సిబ్బంది యాప్ లో లక్షిత వర్గాలకు సంబంధించి వివరాల నమోదులో వ్యత్యాసాలను సరిచేసి గ్యాప్ లను పూరించాలని ఆదేశించారు. భవిష్యత్తులో సింగిల్ కోడ్ యూనిక్ ఐడిని ప్రతి ఒక్కరికి ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు ఐడి మాదిరిగా అన్ని కార్యకలాపాలు అమలుపరిచే యోచన జరుగుతోందన్నారు. పాఠశాలల్లోని వసతి గృహాల్లోని బాల బాలికలకు గర్భిణీ స్త్రీలలోనూ రక్తహీనత పోష కాహార లోపాలను సరిదిద్దుతూ ఆరోగ్యకర సమాజ స్థాపన దిశగా అడుగులు వేయాలన్నారు. నాన్ కమ్యూనకబుల్ వ్యాధుల సర్వేలో భాగంగా హైపర్ టెన్షన్ షుగరు బిపి వ్యాధుల నిర్ధారణ ఫాలోఅప్ వైద్య సేవలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు గర్భిణీలు బాలింతలు ఆరోగ్య పరిరక్షణకై పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సత్వర వైద్య సేవల కేంద్రం ద్వారా చిన్నారుల ఆరోగ్య భద్రతకు పాటుపడాలన్నారు డాక్టర్ వైఎస్ ఆర్ కంటి వెలుగు ద్వారా క్యా టరాక్ట్ శస్త్ర చికిత్సలు నిర్వహించి లక్షిత వర్గాలకు కంటిచూపును మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి డిఎంహెచ్ఓ ఎం దుర్గారావు దొర, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని జీవి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్స్‌లో రాష్ట్రస్థాయి విజేతలుగా స్టేడియం కీడ్రాకారులు: స్టేడియం కమిటి ఉపాధ్యక్షడు పాలేటి

గుడివాడ : ఈనెలలో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటిలలో స్టేడియం జిమ్‌కు చెందిన ఇరువురు పవర్ లిఫ్టర్లు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమాని ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో మాస్టర్స్ విభాగంలో 108 కేజీల శరీర బరువు విభాగంలో 430 కేజీల బరువునెత్తి మారెళ్ళ వెంకటేశ్వరావు బంగారు పతకం, 73కేజీల విభాగంలో కొండపల్లి మాణిక్యాలరావు 265 కేజీల బరువునెత్తి కాంస్య పతకం, ఎన్.వీరనాగలను వెండి పతకం, గుదే సుభాషిణి వెండి పతకం, ఎం.కుమార్‌రాజా కాంస్య పతకం, జాన్‌బాబు కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బోగ్గవరపు తిరపతయ్య, కోచ్‌లు బాజీఖాన్, సుబ్రహ్మణ్యం, మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

మే 10 నుండి ఎన్‌టిఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి ఓపెన్ నాక్‌ఔట్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా మే 10వ తేది నుండి రాష్ట్రస్థాయి ఓపెన్ నాక్‌ఔట్ క్రికెట్ టోర్నమెంట్‌ను 26 జిల్లాలకు చెందిన క్రీడాకారలుతో పోటిలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. ఈ పోటిలలో మొదటిగా వచ్చిన 32 టీమ్‌లను మాత్రమే పరిగణంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంట్రీలు పంపుటకు నేటి నుండి, చివరి తేది మే 8తేది వరకు మాత్రమేనన్నారు. మెదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30వేలు అందిచడం, ప్రతి మ్యాచ్‌లోను వివిధ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సభ్యులు బోగ్గవరపు తరపతయ్య, జిమ్‌కోచ్‌లు బాజీఖాన్, సుబ్రహ్మణ్యం, మారెళ్ళ వెంకటేశ్వరరావు, స్టేడియం మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

బాపట్ల జిల్లా ప్రజా పాలన ఏప్రిల్ 28: కాలుకి గాయం అయి కుటుంబాన్ని పోషించుకునేందుకు కష్టాలలో ఉన్న కార్మికుడికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అండగా నిలుస్తుందని ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల పట్టణం 33 వ వార్డు చెంగల రాయుడు తోటకు చెందిన పెయింటర్ కార్మికుడు నాని పని చేసే క్రమంలో కటింగ్ యత్రం మాధవశాత్తు కాలు పై పడి కాలు తెగిపోవడంతో గత రోజులుగా ఏటువంటి పని లేకుండా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నాని కి ఆదర్శ యూత్ సభ్యుల సహకారంతో 5వేలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూరోడ్డు వెంబడి చిన్నపాటి గృహం ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న నాని కుటుంబానికి ప్రతి ఒక్కరూ సహాయం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.గత అనేక రోజులుగా కాలుకు గాయం కావడంతో పనికి వెళ్లలేక కుటుంబాన్ని పోషించుకోవడానికి కష్టంగా ఉన్న కార్మికుని కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, చల్లా శ్రీకాంత్,బక్క దీపక్, యాశం రాజా రమేష్, తిరుమలశెట్టి సాగర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రవాస భారతీయులు బొబ్బిలి ప్రభాకర్ రావుకి ఘన సన్మానం

వత్సవాయి ఏప్రిల్ 28 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామం నందు సి ఎస్ ఐ టౌన్చర్చిలో ,ఎన్ .ఆర్. ఐ. లండన్ ప్రవాస భారతీయుడు డాక్టర్. బొబ్బిలి .ప్రభాకర్ రా వుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కుక్కల సుదర్శనం ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ ఏజీఎం అధ్యక్షతన జ రిగింది ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి వెళతా రని అలా ఇష్టపడి చదువుకునే వారికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసినారు ఇప్పటికే తన వంతుగా ఐదుగురు విద్యార్థిని విద్యార్థులను లండన్ లో చదువుకునే విధంగా కృషి చేశానని ఏ డి గ్రీ చదివిన ఇతర దేశాలలో మంచి అవకాశాలు కలవ నితెలియజేసినారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా వత్సవాయి మండలం జడ్పిటిసి ఏసు పోగు దేవ మని. మండల వైస్ ఎం.పీ.పీ .కొలకపోగు .వెంకటేశ్వ ర్లు ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దొండ పాటి సుధాకర్ రావు, వరప్రసాద్ ,రాంబాబు ,జాన్సన్ ,ఎం .ఈ .ఎఫ్. జాతీయ నాయకులు కుక్కల. సురేష్ మార్కపుడి. బాబురావు యేసు పోగురవిబాబు కుక్క ల .వెంకటేశ్వర్లు రాయల. శ్రీను పాపారావు, గుర్రాల. గోపి, మార్కపుడి. నాగేశ్వరరావు లాయర్, కరెసే. ర త్నబాబు లాయర్, గుత్తా. శంకర్రావు ,ఏసి పోగు దేవ మణి శ్రీనివాస్ ,మాడుగుల అగస్టీన్ తి రిపి ,మాడుగు ల. మనోహర్, దారెల్లి చారమ్మ ఏసు పోగు .వెంకటేశ్వ ర్లు ,సందీప్, ప్రశాంత్ మార్కపుడి .ప్రకాశరావు ,మార య్య ,అరగల శ్రీను, పుల్లయ్య మొదలగువారు పాల్గొ న్నారు

విద్యార్థి దశ నుంచి సామాజిక సేవా దృక్పథం పెంపొందాలి: కొమ్మినేని శ్రీనివాస రావు

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : విద్యార్థి దశ నుంచి సామాజిక సేవా దృక్పథం పెంపొందించేందుకు వీలుగా డిగ్రీ స్థాయిల్లో ఒక సంవత్సరం సామాజిక సేవ అంశాన్ని ఫీల్డ్ వర్క్ గా నిర్ణయించాలని ఇందుకు యూనివర్సిటీలు వారి వారి సిలబస్ లను నవీకరించుకోవాలని సి.ఆర్. మీడియా అకాడెమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు సూచించారు. స్థానిక స్వర్ణా పాలస్ లో 'యువ మిత్ర', ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువస్వరాల నిర్మాణం పై యూనిసెఫ్, రాష్ట్ర స్థాయి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గురువారం నిర్వహించిన సమావేశం లో ఆయన ప్రధానోపన్యాసం చేశారు. కౌమార దశ కు (10- 19 వయస్సు) కు చెందిన 40 లక్షల బాల బాలికల కు సంబంధి 5 వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లో పేర్కొన్న అనేక అంశాలపై ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన ప్పటినుంచి పలు చర్యలు చేపట్టిన సంగతిని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. పిల్లలకు సరైన వసతులు, త్రాగు నీరు, మరుగు దొడ్డి సదుపాయాలు, ఫర్నిచర్ వంటివి సమకూరుస్తూ కార్పొరేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్న విషయం అందరూ గమనించాల న్నారు. దేశం లోనే ఢిల్లీ రాష్ట్రం తర్వాత విద్యకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోన్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని ఆయన వివరించారు. కౌమార బాల బాలికల సామాజిక ఆర్థిక రక్షణ కోసం మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ను నోడల్ శాఖ గా విద్య,వైద్యం,కార్మిక, పోలీస్ శాఖల సమిష్టిగా పని చేస్తున్నాయన్నారు. ఈ అంశాల్ని డిజిటల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి లబ్దిదారులైన పిల్లలకు, వారి తల్లి దండ్రులకు తెలిసే లా చేసి, ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు నూరు శాతం అందేలా చూడాలని పిలుపునిచ్చారు. యూనిసెఫ్ ప్రతినిధి ప్రసూన్ సేన్ మాట్లాడుతూ కౌమార బాల బాలికల గ్రూప్ కు స్వచ్ఛంద సంస్థలు చేరువకావాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు డా. జె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ నిర్ణయించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశం లోనే మొదటి స్థానం లో వుందన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ను సద్వినియోగించుకోవడం ద్వారా స్వచ్ఛంద సంస్థలు కావాల్సిన సమాచారాన్ని క్షణాల్లో పొందవచ్చని ఆయన అన్నారు. కౌమార బాల బాలికల కు సంబంధించి ప్రత్యేక విధాన నిర్ణయాలు ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.స్వచ్ఛంద సంస్థ లను సమన్వయ పరిచి సమావేశానికి అధ్యక్షత వహించిన మహిత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రమేష్ శేఖర రెడ్డి మాట్లాడుతూ కౌమార బాల బాలికల స్థితి గతులపై 5 వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లో పేర్కొన్న అనేక అంశాలపై స్వచ్ఛంద సంస్థలు దృష్టి పెట్టి, వారిని దోపిడీ నుంచి, లైంగిక దాడుల నుంచి రక్షించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇందు కోసం వారిని యూత్ గ్రూపులుగా సమీకరించాలని పిలుపునిచ్చారు. సమావేశం లో సి. ఆర్. మీడియా అకాడెమి సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర తిలక్, స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు రాంనివాస్, వి. పాల్ రాజ్, రాష్ట్రం నలుమూలలనుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'

గుంటూరు ,ఏప్రియల్, 28, ప్రజా పాలన, ప్రతినిధి :. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు..... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 34వ డివిజన్ కార్పొరేటర్ బూసి రాజలత గారి అధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 34వ డివిజన్ లోని 122వ సచివాలయం పరిధిలో కోబాల్ట్ పేట 4వ లైను మెయిన్ రోడ్డు హోవ మంజిల్ వద్ద నుండి మరియు 35వ డివిజన్ ఇంచార్జ్ TLV ఆంజనేయులు అద్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 35వ డివిజన్ లోని 101వ సచివాలయం పరిధిలో పట్టాభిపురం పోలీస్ స్టేషన్ రోడ్ లో కుంట రాఘవేంద్ర స్వామి గుడి వద్ద ప్రారంభమైనది. ఈ కార్యక్రమంలో మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ మద్దాళి గిరిధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ మద్దాలి గిరిధర్ రావు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమాన్ని మరియు జగనన్న చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పదాలను మరియు అభివృద్ధి కి సంబందించిన కరపత్రాలను స్థానిక ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మద్ధాళి గిరిధర్ రావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు చేస్తున్న మేలును ప్రజలకు వివరించి.. ప్రతిపక్షాలు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ బుసి రాజాలత , 35వ డివిజన్ డివిజన్ ఇంచార్జ్ %యూఎ% వీరంజనేయులు , %జీజూ% క్లస్టర్ 3ఇంచార్జ్ ఎరువ ఇన్నారెడ్డి , బత్తుల దేవానంద్ , హరిప్రసాద్ , ప్రభు , సుభాకర్ , పవన్ , భాగ్యా రావు , రహీముద్దీన్ , జోయెల్ , సైదా ,మేళం రమేష్, ఉషారాణి , అనిల్ , కొప్పుల శ్రీనివాసరావు , మాణిక్యరావు , మాధవి తదితరలు పాల్గొన్నారు.

వై.ఎన్ కళాశాల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నరసాపురం, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై.యన్.కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వేస్టేషనులో ఏర్పాటుచేసిన చలివేంద్రంను శుక్రవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చినమిల్లి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల కారణంగా వడగాల్పులు ఎక్కువగా వీస్తున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని స్టేషనుకు వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చల్లటి మజ్జిగతో పాటు త్రాగునీరు కూడా రోజంతా ప్రయాణికులకు అందించే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. స్టేషన్ మేనేజర్ దివాకర్ బాబు మాట్లాడుతో డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు కళాశాలకు, సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన చొరవతోనే ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి. రఘురామారావు, గవర్నింగ్ బాడీ మెంబర్ ఆర్ వి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.పి.వి అప్పారావు, డాక్టర్ సిహెచ్. కనకారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, డాక్టర్ కె.వి వరలక్ష్మి, ఆర్. రామకృష్ణ, డాక్టర్ ఎల్ రాజేంద్రప్రసాద్, పి. మాపితీరావు ఎన్ఎస్ఎస్ పిఓఎస్ ఇ. వంశీ, ఎస్. యాకోబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జె. సాయి, ఎం. రమేష్ మరియు రైల్వే స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వ జనని "సేవా జ్యోతి అవార్డు" అందుకున్న గద్దె రాజ్యలక్ష్మి (అనంత లక్ష్మి)

పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 28 (ప్రజా పాలన ప్రతినిధి)విశ్వ జనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిన్న (ఏప్రిల్24) పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో %ూ%1 కన్వెన్షన్ నందు విశ్వజననీ ఫౌండేషన్ టీవీ అండ్ సినీ,సేవా అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ లోతేటి శివశంకర్ , ముఖ్య అతిథులుగా, గౌరవ అతిథులుగా విభిన్న రంగాల కళాకారులు, సినీ నటుడు మరియు కార్యక్రమం గౌరవ ముఖ్య అతిథి గా రాజేంద్ర కుమార్ సభకు అధ్యక్షత వహించారు. నాటితరం అందాల తార ముద్దమందారం హీరోయిన్ శ్రీమతి పూర్ణిమ , మరో నటుడు బాలాజీ , అసెంబ్లీ ఎసిపి రాందాస్ తేజ , నటి రాగిణి ,గీతాసింగ్ , జబర్దస్త్ అప్పారావు , తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి రాజేంద్ర రాజు , ఏ వన్ గ్రాండ్ కన్వెన్షన్ అధినేత దౌపాటి అనిల్ కుమార్ , విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా సత్య కృష్ణ కిరణ్ ప్రసాద్ , మరో నటీమని రేణుక , యువ హీరో విశ్వ కార్తికేయ, కేజీఎఫ్ 2 ఫేమ్ భాను ప్రకాష్ ,వివిధ గాయనీ, గాయకులు మరియు ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.విద్యారంగాన చిన్నతనం చదువంటే మక్కువతో అంచెలంచెలుగా ఎదుగుతూ నాలుగు పోస్ట్ గ్రాడ్యుయేషన్స్ లో మంచి ఉత్తీర్ణత సాధించటమే కాకుండా,ప్రస్తుతం డాక్టరేట్ చేస్తూ పలు విద్యా సంస్థలలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా, కవయిత్రిగా, రచయిత్రిగా, యోగ విద్యా నిపుణురాలిగా, రాష్ట్ర స్థాయి క్రీడాకారిణిగా,వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలకు సహకరాన్ని అందిస్తూ ముందుకు వెళ్తున్న రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి శ్రీమతి గద్దె రాజ్యలక్ష్మి కి అలియాస్ గద్దె అనంత లక్ష్మి కి ఇవే మా విశ్వజనని ఫౌండేషన్ తరుపున మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ సేవా జ్యోతి అవార్డ్ ను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు బహూకరణ గావించిన విశ్వ జననీ పౌండేషన్ కు, మరియు ఫౌండర్ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మానందం కి శ్రీమతి గద్దె రాజ్యలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతాబినందనలు తెలియజేశారు.

పద్మశాలీయూల అభివృద్ధి కోసమే పని చేసిన మహోన్నత వ్యక్తి మాజీ రాజ్య సభ సభ్యులు ప్రగడ కోటయ్య: పంచుమర్తి లక్ష్మి భీమేష్ రాష్ట్ర పద్మశాలీ నాయకులు

పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): చీమకుర్తి చేనేత పారిశ్రామికుల సహకార విక్రయ సంఘం మెయిన్ రోడ్డు చీమకుర్తి ఆధ్వర్యంలో వారి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మాజీ రాజసభ సభ్యులు ప్రగడకోటయ్య విగ్రహం ఆవిష్కరణ సభ లో రాష్ట్ర చేనేత సంఘీయుల నాయకులు పంచుమర్తి లక్ష్మి భీమేష్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రగడకోటయ్య గారి విగ్రహానికి వారి కుమారుడు ప్రగడ వెంకట శేష శాయన్ దంపతులతో కలిసి పూల మాల వేశారు.అనంతరం జరిగిన బహిరంగ సభ లో ప్రసంగిస్తూ ఉమ్మడి రాష్ట్రము లో పెద్దలు కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు ప్రగడ కోటయ్య గార్ల నేతృత్వం పద్మసాలీయూల ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు అని పేర్కొంటూ, మరి రెండు వేల పద్నాలుగులో రాష్ట్రము విడిపోయి తరువాత సుమారు ఇరవై అసెంబ్లీ నియోజకవర్గములలో కీలక ఓటు బ్యాంకు, మరియు రాష్ట్ర వ్యాప్తముగా జనాభా కలిగిన బి. సి సామాజిక వర్గం లో కీలమైన మన పద్మ శాలీయూ ల ఆర్థిక అభివృద్ధికి మనము అందరం ఒక్కటి గా ఉండి రాబోయే ఎన్నికల్లో మన సత్తా చాటాలి అని, అందుకే ఇప్పటి నుండే రాష్ట్ర ప్రభుత్వం మనకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలి అని కోరాలిసిన అవసరం ఉన్నది అని, ముఖ్యం గా రాజధాని ప్రాంతం లో మనకి ఇరవై ఐదు ఎకరాలు కేటాయించిన యడల, నేను నార్త్ అమెరికా పద్మశాలీయూ ల సంఘం వారితో మాట్లాడి మన అభివృద్ధికి భవననిర్మాణం కోసమే నా వంతుగా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. అంతే కాదు ఈ రాష్ట్రము లో మన వారి అభివృద్ధికి MSME ల స్థాపన కోసమే రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడతాను అని తెలిపారు. ఈ రాష్ట్రము లో ఉన్న మనము మన కోసమే పనిచేసిన కుల భాంధవుడు మాజీ రాజ్యసభ సభ్యులు ప్రగడ కోటయ్య గారి ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి వేదికమీద ఉన్న పెద్దలు అందరూ సహకారాన్ని అందించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి - చైర్మన్ అఫ్కో, జింకా విజయలక్ష్మి - ఛైర్పర్సన్ పద్మశాలీ కార్పొరేషన్, బడిగించల చంద్రమౌళి- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మరియు వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కొండ వెంకటమోహన్ రావు వారి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

రైతన్నలు (అన్నదాతలు)ఆరుగాలం శ్రమించి కష్టపడి చెమటోడ్చి పండించిన పంట దోసుకుంటున్న మిల్లర్లు

గోకవరం ప్రజాపాలన ఏప్రిల్ 28: రైతన్నలు ఆరుగాలం శ్రమించి కష్టపడి చెమటోడ్చి పండించిన పంట మిల్లర్లు దోసుకుంటున్నరంటూ రైతన్నలు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన సంఘటన శుక్రవారం గోకవరం మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని తంటికొండ గ్రామానికి చెందిన పలువు రైతులు మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి కి తట్టుకుని పండించిన పంటను ఆర్ బి కే ల ద్వారా కొనుగోలు చెయ్యడం జరుగుతుందని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ రైతుల నుండి ఆర్ బి కే ల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్ల దగ్గరికి వెళ్ళేసరికి కాటా ఒక్కంటికి సుమారు 10 కేజీల వరకు తరుగు పేరుతో తగ్గిస్తున్నారని ఆ తగ్గింపు పూర్తిస్థాయి లో రైతే భరించాలని దానికి సంబంధించి డబ్బులు కూడా తక్షణం చెల్లిస్తేనే ధాన్యాన్ని దింపుకుంటాం అంటూ మిల్లర్లు అనడంతో రైతులు ఆందోళన బాట పట్టివలసి వచ్చిందన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి అన్నదాతలను మిల్లర్లు దోపిడీ నుండి కాపాడాలని కోరుతున్నారు.

సంక్షేమం..అభివృద్ధి రెండూ కళ్ళుగా జగన్ పాలన: డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఏప్రిల్ 28.(ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడు గ్రామ సచివాలయం పరిధిలోని గడపబిగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 127వ రోజు ప్రజలను నేరుగా కలిసిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఈ సందర్భంగా డాగోపిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే గడపబిగడపకుబిమన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదే విదంగా ప్రభుత్వ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయ లేదా అని అడిగారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా రంజక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై నిత్యం ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. అయితే ప్రజలకు వాస్తవం తెలుసునని అందుకే వారి ఆరోపణలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ,దేశానికి ఆదర్శనీయంగా నిలిచారన్నారు.గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన తీసుకొచ్చారని తెలిపారు. నాడు-నేడు ద్వారా విద్యా వ్యవస్థ లో అనూహ్య మార్పులు తెచ్చారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ, జెడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్లు, ఎంపీటీసీ, పంచాయతీ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ సచివాలయం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలం అధికారులు ఎంపీడీఓ, తహసిల్దార్, పంచాయతీ రాజ్ ఏఈ , ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ , అగ్రికల్చర్, పంచాయతీ సెక్రటరీ, విఆర్ఓ, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఎంపీటీసీలు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గున్నారు..

ఈస్టర్న్ విశాఖలో అంగరంగ వైభవంగా చిన్నారుల స్నాతకోత్సవం

KG Graduation Day Ceremony
Proficiency for Perfection
EASTERN VISAKHA E.M SCHOOL
BOYAPALEM, VISAKHAPATNAM

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 28: విశాఖపట్టణం ఆనందపురం మండలం బోయపాలెం లోని ఈస్టర్న్ విశాఖ పాఠశాలలో ప్రీ -ప్రైమరి చిన్నారుల స్నాతకోత్సవం (కిడ్స్ కాన్వకేషన్) అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నేతన్యా సంస్థల అధినేత మరియు పాఠశాల యొక్క కరెస్పాండెంట్ అయిన బిషప్ డా. కె. ఆర్. సింగ్ గారు మాట్లాడుతూ చిన్నారులకు ప్రీ స్కూల్ పూర్తియిన సందర్భంగా ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా చిన్నారులలో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని పెంపొందిస్తూ తద్వారా వారిలోని సృజనాత్మకతను వెలికితీసి ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దవచ్చునని ప్రసంగించారు. మరియు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీమతి రెజినా సింగ్ కోమనపల్లి గారి చేతుల మీదగా చిన్నారి పిల్లలకు బంగారు పతకాలు మరియు పట్టాలను ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ పై చార్లెస్ కుమార్ గారు, శ్రీమతి వి. ఝాన్సి రాణి గారు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అహ్వానితులను ఎంతగానే ఆకర్షించాయి.

పాదయాత్ర లో ఆతిథ్యం మరువలేనిది.. మండలంలో పర్యటించిన జ్యోతుల నవీన్



గోకవరం ప్రజా పాలన ఏప్రిల్ 28: గోకవరం మండలంలో . కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన పాదయాత్ర విజయవంతంగా పూర్తయిన సందర్భంలో గోకవరం మండలం పాదయాత్ర సమయంలో ప్రతి గ్రామంలోను రాత్రి వేళల్లో బస (నైట్ హాల్ట్ ఉన్నటువంటి) ఏర్పాటు చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఇంటికీ సతీసమేతముగా వెళ్లి కృతజ్ఞతలు తెలిజేసి వారు చూపించిన ఆప్యాయత అనురాగానికి సతీ సమేతంగా ధన్యవాదములు తెలిజేశారు.. మీ ఆతిథ్యం మరువలేని అని మీరు చూపించిన ఆప్యాయత అనురాగాలు జీవితంలో మర్చిపోలేనని మీ అందరి ఆశీర్వాదములు నాపై ఎప్పుడూ ఉండాలని కోరుతూ జ్యోతుల లక్ష్మి దేవి నవీన్ దంపతులు ఆతిథ్యం ఇచ్చిన వారికి బట్టలు పెట్టి పాదయాత్ర సమయంలో వారితో తీసుకున్న ఫోటో బహుకరించారు, ఈ కార్యక్రమంలో జ్యోతుల అభిమానులు, గోకవరం మండల టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేట గవర్నమెంట్ హాస్పిటల్‌కి కుర్చీల బహుకరణ

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట గవర్నమెంట్ హాస్పిటల్ కు స్నేహ ఎంటర్ ప్రైజస్ సురేష్ (పాలకుర్తి సురేష్) గారి దంపతులు 50 నీల్కమల్ కుర్చీలు బహూకరించారు. హాస్పిటల్ కు వచ్చే పేషంట్స్ ఇబ్బందిని గుర్తించి వై సీ పీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ సురేష్ గారి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి ఈ కుర్చీలు సి హెచ్ సి వైద్యులు రమేష్ కుమార్ కు అందించారు. కుర్చీలు బహూకరించిన సురేష్ గారికి, సహకరించిన ఒమ్మి రఘురామ్ కి హాస్పిటల్ సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో. సి హెచ్.ఓ శర్మ, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్,వైసీపీ నాయకులు నిలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం, ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని ప్రతి వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 35వ వార్డులో రూ. 19 లక్షల 50 వేల నిధులతో నిర్మించనున్న రామాలయం మెయిన్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టామని ప్రస్తుతం వార్డుల వారీగా పరిశీలనచేసి ఇంకా ఎక్కడైనా సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు నిర్మించాల్సి ఉంటే వాటి పనులను కూడా చేపట్టడం జరిగిందని అన్నారు. పట్టణంలో ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. తాను ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా శాశ్వత ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ప్రజలు ఇంకా ఎక్కడైనా అభివృద్ధి పనులు కోరుకుంటే తక్షణం తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, కాస్మో పాలిటిన్ క్లబ్ అధ్యక్షులు అల్లూరి పద్మరాజు, పెనుమత్స వెంకటరామరాజు, వేగేశ్న రంగరాజు, కారుమూరి పెరుమాళ్ళ గుప్తా, కలిదిండి శ్రీనివాస్ వర్మ, కొత్తపల్లి అప్పలరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, డిపిఎం రంగరాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జేసిఎస్ కన్వీనర్లు గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, నల్లం రాంబాబు, కొట్టి కుటుంబరావు, గంటా సుందరకుమార్, పాలపర్తి జోనా, సాంబ్రాణి నరేష్, మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

క్షతగాత్రుని పరామర్శించిన పిట్ట సురేష్

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 28: రెండు రోజుల క్రితం తగరపువలస లో హైవే కి ఆనుకొని ఉన్న చిట్టివలస ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ముందర మురుగునీరు రోడ్డుపై నిలిచి ఉన్న కారణంగా సర్వీస్ రోడ్డుకి ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాల చోధకులు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన BAP ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన మాడిమి జనార్దన్ రావు ను ఇంటి వద్ద కు వెళ్లి పరామర్శించిన తెలుగుదేశం విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా చిట్టివలస ఎలక్ట్రికల్ స్టేషన్ ముందర కాలువలో ప్రవహించవలసిన మురుగనీరు రోడ్డుపై నిలిచి ఉందని స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదని విమర్శించారు. వాహన చోదకులు మురుగునీటిలో వెళ్లడానికి ఇష్టపడక రోడ్డుకి ఎడమవైపుగా వెళ్లవలసినటువంటి వాహన చోదకులు కుడివైపుగా ప్రయాణించడం వల్ల తరచూ ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారు. ఇప్పటికే ఈ మురికినీటి కారణంగానే సుమారు 15 ప్రమాదాలు జరిగి ఆసుపత్రిపాలు అవుతున్నారు. తక్షణమే పబ్లిక్ హెల్త్ అధికారులు తగిన చర్యలు తీసుకొని రోడ్డుపై మురుగునీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బడిగింటి మహేష్, పిల్ల రాజేష్, జగన్నాథ గణేష్ రెడ్డి,జోగ సన్యాసిరావు, గిడుతూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నా మీద ద్వేషంతోనే గంగమ్మకు సాయం: అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ప్రజాపాలన ప్రతినిధి: బాధితులు నామీద ఆరోపణ చేసారని, ప్రతిపక్షాలకు నాపై కోపంతోనే తురక గంగమ్మ కుటుంబానికి చంద్ర బాబు, పవన్ లు ఆర్థిక సాయం చేశారని.. అంతేతప్ప బీసీల పట్ల వారికి ప్రేమే లేదు. అలా ప్రేమ ఉంటే పల్లపు రోశయ్య కుటుంబానికి ఎందుకు సాయం చేయలేదని, యువకులు చనిపోయిన రోజు మీరంతా ఎక్కడున్నారని చంద్రబాబు నాయుడు ,ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ లను రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం నియోజవర్గ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తురక గంగమ్మ కు కష్టపరిహార చెక్కు ఇచ్చేందుకు నేను లంచం అడిగానని ఆరోపించడంతోనే వీళ్ళందరూ సహాయం చేస్తున్నారని వివరించారు. రోశయ్య నాపై ఎలాంటి ఆరోపణ చేయకపోవడంతోనే ఆయనకు వారు సాయం చేయట్లేదని ఇది అన్యాయం కదా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ బాధితురాలు గంగమ్మకు రూ.4 లక్షల సాయం చేస్తే మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు కేవలం రూ 2 లక్షలే సాయం చేయటం దారుణమన్నారు . వారి మీద ప్రేమ ఉంటే ఇంకా ఎక్కువ మొత్తం ఇవ్వచ్చు కదా అని సూచించారు. బాబు మీ సెల్ఫీ కి ఇదే సమాధానమన్నారు.స్మశానాన్ని వదల లేదని తెదేపా పచ్చ పత్రికలు. అడ్డగోలుగా రాసాయన్నారు. పిడుగురాళ్ల దారిలో ఉన్న దూదేకుల వర్గానికి చెందిన స్మశాన స్థలమని వారి అనుమతితోనే మున్సిపల్ శాఖ , ఇతర దాతల సహకారంతో 42 గదులు నిర్మించామని వాటిని పారదర్శకంగా పేద దూదేకుల ముస్లింలకు లాటరీ విధానంలో అందించామన్నారు . ఎవరి వద్ద ఒక నయా పైసా తీసుకోలేదని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ఇదేమి ఖర్మ కార్యక్రమ మూడు నియోజకవర్గాల్లో పర్యటన అట్టర్ ఫ్లాప్ షో అన్నారు. గుండ్లపల్లిలో జనం రాకపోవడంతో దారిలో ముచ్చట్లు చెప్పి సమయం గడిపారని విమర్శించారు .ఈ సమావేశంలో మునిసిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్ ,కోటేశ్వరావు నాయక్, షేక్ మౌలాలి, కోడి రెక్క దేవదాసు, బీసీ సంఘం పట్టణ,నియోజకవర్గ అధ్యక్షులు వరప్రసాద్,, తన్నీరు శీను, న్యాయవాది రామకృష్ణ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు

కుల మతరహిత స్వేచ్ఛ నవ ఇండియన్ నిర్మాణానికి తొలి అడుగు: జాతీయ అధ్యక్షులు దొమ్మేటి రాజా సతీష్

ఛలో కాకినాడ
ది. 13-05-2023
ఛలో కాకినాడ
ది. 13-05-2023
దేశ రక్షణ ఉద్యమ ర్యాలీ

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం రోడ్డులో గల క్షత్రియ కళ్యాణ మండపంలో దళిత నాయకులు సాదే నరేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశానికి హాజరైన జాతీయ దళిత ఐక్య సమైక్య పార్టీ జాతీయ అధ్యక్షులు దొమ్మేటి రాజా సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దొమ్మేటి రాజా సతీష్ మాట్లాడుతూ జాతీయ దళిత ఐక్య సమైక్య పార్టీ సిద్ధాంతాలలో మొదటిగా ప్రతిపాదించింది కులం అనే పదాన్ని నిషేధానికి లౌకిక దేశ నిర్మాణానికి పేద కుల రహితంగా పేదరిక ప్రతిపాదికన రిజర్వేషన్ల కొరకు సంపూర్ణ మత స్వేచ్ఛ కొరకు ఇండియాలోని భూమినంతటిని జాతీయం చేసి, భూములేని నిరుపేదలకు పంచాలని, మహిళలకు అని రంగాల్లో 50% శాతం రిజర్వేషన్ కల్పించి మహిళ సాధికారిక సాధించాలని లక్ష్యంతో వచ్చేనెల మే 13 వ తారీఖున కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో సామూహిక సహ పంక్తి భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినదని ఇక్కడ కులాలకు అతీతంగా అన్ని కులాల సహ పంక్తి భోజనం చేసిన తర్వాత వీరవరం గ్రామం నుండి జగ్గంపేట మీదుగా మోటార్ సైకిల్ మీద చలో కాకినాడ ర్యాలీ ద్వారా కలెక్టరేట్కు చేరుకుని రిప్రెంటేషన్ సమర్పించడం జరుగుతుందని. దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ఈరోజు జగ్గంపేటలో ఆవిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మేటి రాజేష్ సతీష్ జాతీయ అధ్యక్షులు దళిత ఐక్య సమక్ష పార్టీ, దొమ్మేటి రాజా సంజయ్ చైర్మన్ దొమ్మేటివ్ ట్రస్ట్ మరియు సాదే నరేంద్ర జిల్లా అధ్యక్షులు కోఆర్డినేటర్లు మాచారి రాజేశ్వరరావు, మడికి బాబ్జి,గొల్లపల్లి చక్రధర్,వేముల సత్తిబాబు,మద్దాల సురేష్,మూర్తి, రాజు, మామిడి శ్రీను, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు, నారిం వీరబాబు, శీలం వీర్రాజు, తలారి రాజ్ కుమార్, తరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఎక్కడ డ్రగ్స్ దొరికిన వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్ ను సూచిస్తున్నాయి: డా.చదలవాడ అరవింద బాబు

పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఆంధ్ర ప్రదేశ్ మత్తు పదార్థాల తయారీ,మాదక ద్రవ్యాల ఎగుమతులకు కేంద్రంగా మారిందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పట్టుబడిన మాదకద్రవ్యాలు ఎగుమతుల పై డా.చదలవాడ మాట్లాడుతూ.......ఈనాడు దినపత్రికలో ముంబైలో పట్టుబడిన డ్రగ్స్ మూలాలు నరసరావుపేటలోని సేఫ్ ఫార్మా కంపెనీని సూచిస్తున్నాయని "ఇదేం ఖర్మ మన నరసరావుపేటకని డా.చదలవాడ ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేటలో డ్రగ్ మాఫియాని పెంచి పోషించి,డ్రగ్ కల్చర్ ను తీసుకొచ్చారని డా.చదలవాడ మండిపడ్డారు. సేఫ్ డ్రగ్ హౌస్ ను 2019 వరకు కోడెల కుటుంబం నడిపించిందని 2019 ,వైసీపీ నాయకుడు శ్రీధర్ రెడ్డి సేఫ్ ఫార్మా కంపెనీని కొనుగోలు చేసి మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారని డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.ఉగ్రవాదులు వాడే ఐసీసీ డ్రగ్స్,నిషేధిత డ్రగ్స్ సేఫ్ ఫార్మా కంపెనీలో ఎమ్మెల్యే డైరెక్షన్లో శ్రీధర్ రెడ్డి తయారు చేస్తున్నారని డా.చదలవాడ ఆరోపించారు.నిషేధిత డ్రగ్స్ తయారు చేసే సేఫ్ ఫార్మా కంపెనీకి ఎలా పరిమిషన్ ఇచ్చారని డా.చదలవాడ ప్రశ్నించారు.ఔషధ నియంత్రణ శాఖ అవినీతి శాఖగా మారిపోయిందన్నారు.బొంబాయిలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్న ట్రేమడాల్ టాబ్లెట్స్ నరసరావుపేట సేఫ్ ఫార్మ కంపెనీని సూచిస్తున్నాయన్నారు.ట్రేమడాల్ టాబ్లెట్స్ నొప్పి నివారణకు డ్రగ్ యాక్ట్ నిబంధనలకు లోబడి తయారు చేస్తారని డా.చదలవాడ తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా సంపాదనే ధ్యేయంగా సేఫ్ ఫార్మా కంపెనీ మార్ఫిన్,డెక్స్డ్రిన్,ట్రేమడాల్ టాబ్లెట్స్ వంటి నిషేధిత డ్రగ్స్ ను తయారు చేసి సుడాన్ దేశానికి సరఫరా చేస్తూ పట్టుబడిందన్నారు.ప్రపంచంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడిన వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్ ను సూచిస్తున్నాయన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో డ్రగ్ మాఫియా రాజ్యమేలుతుందన్నారు.నరసరావుపేట డ్రగ్ తయారీ దారులందరూ వైసీపీ పార్టీ లో తిరుగుతుంటారని ఇంత కుముందు థైరాయిడ్ మాత్రలు పట్టుకున్నారని డ్రగ్స్ మాఫియా,సేఫ్ డ్రగ్ కంపెనీ ట్రేమడాల్ టాబ్లెట్స్ క్యాల్షియం కార్బోనేట్ టాబ్లెట్లుగా మార్చి ముంబాయి కస్టమ్స్ అధికారులకు దొరికిపోయారని డా.చదలవాడ పేర్కొన్నారు.అధికారం ఉందని ఎమ్మెల్యే అండతో నరసరావుపేటలో పెట్రేగిపోతున్న డ్రగ్స్ మాఫియా పై కలెక్టర్,జిల్లా ఎస్పీ దృష్టి సారించాలని డ్రగ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని డా.చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: నగరంలోని ఆర్యాపురంలో ఉన్న నారాయణ ఈ-టెక్నో స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.ప్రిన్సపల్ శీలం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎ.జి.ఎం. ఎం.శ్రీనివాసరావు, న్యాయవాది మద్దూరి సాయి భాస్కర్ శంకర్ హాజరయ్యారు.అతిధులు ప్రసంగిస్తూ పి.హెచ్.డి వంటి ఉన్నత చదువులు అభ్యసించిన వారికి ఇచ్చే గౌరవ డాక్టరేట్ తరహాలోయూ.కె.జీ,5 వ తరగతి విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వారికి గొప్ప అనుభూతిని ఇస్తుందని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు,మెడల్స్,మెమోంటోలు అందచేసి సత్కరించారు.కార్యక్రమంలో జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్లు హరిత, నవీన్, గోపీకృష్ణ,సాఫ్ట్ స్కిల్ రాధాకృష్ణ, శ్రీదివ్య,వైస్ ప్రిన్సిపల్స్ గాయత్రి,మాధురి, సిబ్బంది పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందించాలి

కారంపూడి...ఏప్రిల్28.. .ప్రజాపాలన... ప్రతి నిది ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు గర్భిణీ మహిళలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భిని మహిళలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని వయసుకు తగ్గ ఎదుగుదలను పిల్లలను గుర్తించి సరైన పోషణ అందించాలన్నారు అంగన్వాడి కేంద్రాలకు స్టాక్ పాయింట్ నుండి నిత్యవసర సరుకులు సక్రమంగా వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ప్రతి అంగన్వాడి కార్యకర్త రిజిస్టర్లు తప్పనిసరిగా పాటించాలని అన్నారు నూతన అంగనవాడి భవనాల నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని తాసిల్దార్ తెలిపారు మిషన్ వాత్సల్య పథకం అప్లికేషన్ వివరాలను ఆరా తీశారు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని కోరారు కోసం బాలల ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కాసిన్యా నాయక్ మహిళా పోలీస్ సారాభాయ్ సూపర్వైజర్ అనంతలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసీపీలో చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినే ని ఉదయభాను

జగ్గయ్యపేట ఏప్రిల్ 28 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోనికాకాని నగర్ కు చెందిన గజ్జ హేమంత్,గజ్జ వేణు,అదేవిధంగా ధనంబోర్డుకి చెందిన విగ్నేష్,అశోక్ లు ప్రతిపక్ష టీడీపీని వీడి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరార.చేరిన వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను ఆయన తనయులు నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆ హ్వానించారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇచ్చే అవలంబిస్తున్న విధానాలకు విసుగెత్తి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలు ఇ ష్టపడి వైసీపీలో చేరుతున్నట్టు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చై ర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ),మండల పార్టీ అధ్యక్షులు చి లుకూరి శ్రీనివా స్,పాటి సాంబ తదితర నాయకులు పాల్గొన్నారు.

పెయింటర్ కార్మికునికి ఆర్థిక సహాయం

బాపట్ల ప్రజాపాలన రూరల్‌బీ ఏప్రిల్ 28: బాపట్ల మండలంలోని 33వ వార్డు చెంగళరాయుడు తోటకు చెందినటువంటి నాని అని అతడు పెయింట్ పని చేసుకుంటూ జీవనోపాధి గడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ ఉంటాడు. ఇతడు పనిచేసే క్రమంలో కటింగ్ మిషన్ ద్వారా కొయ్యను కటింగ్ చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు తొడ భాగం తెగి కదలలేని స్థితిలో ఉన్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు వారివి అటువంటివారిని కష్టాలలో ఉన్న ప్రతి ఒక్కరిని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ సహాయం చేయటంలో ఎప్పుడూ ముందు ఉంటుందని గౌరవ అధ్యక్షులు వేజేండ్ల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్మికుడు గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ పనికి కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉండగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్దిక సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇతనికి ఉండటానికి కూడా కనీసం ఇల్లు లేదని అద్దె ఇంట్లో ఉంటున్నాడని ప్రభుత్వం స్పందించి ఇటువంటి వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని, ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి వీరికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుల బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, చల్ల శ్రీకాంత్, బక్కా దీపక్, సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం వేడుకలు

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)
వార్షికోత్సవ వేడుకలు
తేది: 28-04-2023
పెదకొదమగుండ్ల

కారంపూడి... ఏప్రిల్28... ప్రజాపాలన... ప్రతినిధి :మండలం లోని పెద్ద కొదమగుండ్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి ఉపాధ్యాయులు సురేష్ విద్యా కమిటీ చైర్మన్ బండ్ల అప్పారావు గ్రామ సర్పంచి ఎం శ్రీనివాస రావు మరియు మందాల అంజి రెడ్డి జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సినిమా స్పాట్

స్ట్రాంగ్ హోల్డ్ తో వీక్ 2 లోకి అడుగు పెట్టిన "విరూపాక్ష".!



లేటెస్ట్ గా టాలీవుడ్ సినిమా దగ్గర వచ్చిన సాలిడ్ హిట్ చిత్రం "విరూపాక్ష". సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా సంయుక్త మీనన్ హీరోయిన్ గా కార్తీక్ దండు తెరకెక్కించిన ఈ ఇంటెన్స్ థ్రిల్లర్ అండ్ లవ్ డ్రామా సాయి తేజ్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలవడమే కాకుండా మొదటి వారంలో సాలిడ్ హోల్డ్ ని కనబరిచి స్టాండర్డ్ వసూళ్లు రాబట్టింది.ఇక ఈ రెండో వారంలో కొత్త సినిమాలు ఉన్నప్పటికీ తెలుగు స్టేట్స్ సహా యూఎస్ లో కూడా విరూపాక్ష అధిక సంఖ్య లోనే థియేటర్స్ లో రన్ అవుతూ రెండో వారంలోకి కూడా అడుగు పెట్టడం విశేషం. దీనితో అయితే ఈ రెండో వారంలో కూడా విరూపాక్ష మంచి వసూళ్లే రాబట్టే ఛాన్స్ ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ అయితే సంగీతం అందించగా ప్రముఖ నిర్మాత బి వి ఎస్ ఎన్ ప్రసాద్ నిర్మాణం వహించారు. అలాగే ఈ సినిమా అందరి అంచనాలు అందుకొని సెన్సేషనల్ రన్ తో సాయి ధరమ్ తేజ్ కి మాసివ్ కం బ్యాక్ లా నిలిచింది.

బ్యూటిఫుల్ పిక్ షేర్ చేసిన సుడిగాలి సుధీర్.!

తెలుగు స్మాల్ స్క్రీన్ పై రైజింగ్ స్టార్ సుడిగాలి సుధీర్ కోసం అయితే తెలుగు ఆడియెన్స్ కి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. స్మాల్ స్క్రీన్ పై "జబర్దస్త్" షో తో తన కెరీర్ లో ని స్టార్ట్ చేసిన సుధీర్ హీరోగా ఎదిగాడు. అయితే తన కెరీర్ లో కీలక భాగం అయ్యినటువంటి తిల్లు వేణు రీసెంట్ గా "బలగం" తో డైరెక్టర్ గా పరిచయం అయ్యి ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డ్స్ అందుకున్న తాను సుధీర్ కి లైఫ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.తన తో పాటుగా గెటప్ శ్రీను ని కూడా పరిచయం చేసిన వేణుతో కలిసి ఈ ముగ్గురూ చిన్న ట్రిప్ వేసుకున్న ఫోటో వేణు షేర్ చేయగా ఈ కాంబో ఫ్యాన్స్ మంచి ఆనందం ఫీల్ అయ్యారు. ఇక లేటెస్ట్ గా అయితే సుధీర్ కూడా ఓ బ్యూటిఫుల్ పిక్ ని షేర్ చేయడం ఫ్యాన్స్ లో వైరల్ గా మారింది. తమ ముగ్గురూ కలిసి మంచు లో ఎంజాయ్ చేస్తూ తమ ఫ్రైమ్ టైం ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు.మరి సుధీర్ ఈ బ్యూటిఫుల్ పిక్ తో మా మ్యాడ్ నెస్ ఎప్పటికీ మారదు అంటూ తెలిపాడు. అలాగే దీనితో పాటుగా ఓ వీడియో కూడా తాను పోస్ట్ చేసాడు. దీనితో ఇవి చూసి వీరి ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కార్తీ రైడింగ్.. హీరోయిన్స్ కి ఎలా అర్ధమైందో..!

మణిరత్నం డైరెక్షన్లో తెరకెక్కిన పొన్నియిన్ సెల్వన్ సినిమా పార్ట్ 1 లాస్ట్ ఇయర్ రిలీజ్ కాగా ఈ సినిమా సెకండ్ పార్ట్ ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అవుతున్న ఈ సినిమా కోసం సినిమాకు పనిచేసిన స్టార్ కాస్ట్ అంతా బాగా ప్రమోషన్స్ చేశారు.రీసెంట్ గా ముంబై ప్రెస్ మీట్ లో జయం రవి చేసిన కామెంట్స్ కి హీరోయిన్స్ ఐశ్వర్య రాయ్ త్రిష బిగ్గరగా నవ్వేశారు. ఇంతకీ జయం రవి ఏమన్నాడు అంటే సినిమాలో కార్తీ హార్స్ రైడింగ్ బాగా చేశాడని అతని రైడింగ్ బాగా ఉందని అన్నాడు. అయితే ముందు హార్స్ రైడింగ్ చెప్పిన జయం రవి ఆ తర్వాత కేవలం అతను రైడింగ్ ని ఎంజాయ్ చేశాడు అంటూ చెప్పాడు. అయితే అక్కడ ఉన్న ఐశ్వర్య రాయ్ త్రిష ఇద్దరు దాన్ని డబుల్ మీనింగ్ లో తీసుకుని నవ్వేశారు.అప్పటికీ జయం రవి కవర్ చేద్దామని చూసినా విషయం అర్ధమైంది. సినిమా షూటింగ్ టైం లో కార్తీ జయం రవి ఇద్దరు ఫుల్ గా ఎంజాయ్ చేశారని చెప్పుకొచ్చారు. ఈ సినిమా ద్వారా మంచి ఫ్రెండ్ ని సంపాదించానని కార్తీ చెప్పగా తను కూడా అని జయం రవి అన్నారు.తమిళ హీరోలంటే తెలుగు ఆడియన్స్ కు ఒక రకమైన ఇష్టం ఉంటుంది. విక్రం కార్తీలను తెలుగు ఆడియన్స్ మన హీరోల్లానే అభిమానిస్తుంటారు. విక్రం అపరిచితుడు నుంచి ఇక్కడ ఫ్యాన్స్ బేస్ ఏర్పరచుకోగా సూర్య తమ్ముడిగా పరిచయమైన కార్తీ తెలుగు ఆడియన్స్ కు దగ్గరయ్యాడు. పిఎస్ 1 తెలుగులో మిక్సెడ్ రెస్పాన్స్ తెచ్చుకోగా పిఎస్ 2 తెలుగు ఆడియన్స్ ని అలరిస్తుందని అంటున్నారు. ఎన్నో ఏళ్లుగా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన పొన్నియిన్ సెల్వన్ సినిమా చేయాలని అనుకున్న మణిరత్నం రాజమౌళి బాహుబలి ఇచ్చిన స్ఫూర్తితో ఈ సినిమాను రెండు భాగాలుగా తీశారు. పొన్నియిన్ సెల్వన్ రిలీజ్ టైం లో మణిరత్నం రాజమౌళి వల్లే ఈ సినిమా సాధ్యమైందని చెప్పడం తెలిసిందే.

ఓటీటీలో దిగిన రావణాసుర..!



మాస్ మహారాజ్ రవితేజకు ఈ మధ్య పెద్దగా కలిసి రావడంలేదు. ధమాకా కాస్త వర్వాలేదు అనిపించింది. వాల్తేరు వీరయ్యలో చిరంజీవి తమ్ముడిగా నటించి అదరగొట్టాడు. ఆ సినిమాకి సగం బలం రవితేజ కావడం విశేషం. ఆ సినిమా కూడా బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. కానీ ఆ తర్వాత ఎన్నో ఆశలు పెట్టుకున్న రావణాసుర మాత్రం బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది. ఈ సినిమాను సుధీర్ వర్మ దర్శకత్వం వహించారు. సినిమా ట్రైలర్ చూసి కాన్సెప్ట్ కొత్తగా ఉందని అందరూ ఆసక్తి చూపించారు. కానీ.. థియేటర్ లో విడుదలయ్యాక పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో రవితేజ నెగిటివ్ షేడ్ లో కనిపించాడు. సినిమా మంచి ఫలితం ఇవ్వకపోయినా రవితేజ నటనకు మాత్రం ఫుల్ మార్క్స్ పడ్డాయి. ఎప్పుడూ సరదాగా నవ్విస్తూ ఉండే ఆయన.. ఇలా నెగిటివ్ రోల్ లో నటించడం ఒకింత ఆకట్టుకుంది. కానీ కథ కథనం బలహీనంగా ఉండటంతో డీలా పడిపోయింది.కాగా. ఇప్పుడు ఈ సినిమా సైలెంట్ గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఎలాంటి ముందస్తు సమాచారం ప్రకటన లేకుండా సడన్ సర్ప్రైజ్ ఇస్తూ అమెజాన్ ఈ సినిమాను డిజిటల్ ప్రేక్షకుల ముందుకు తెచ్చింది. రావణాసుర కథ విషయంలోకి వెళితే సినిమా ప్రారంభం కాగానే వరుసగా హత్యలు జరుగుతూ ఉంటాయి. కోర్టులో న్యాయం జరగకపోతే రవితేజ బయట బాధితులకు న్యాయం చేస్తాడు. ఓ జూనియర్ లాయర్ అయిన రవితేజ బాధితులకు ఎలాంటి న్యాయం చేశాడు? కోర్టులో న్యాయస్థానం చేయాల్సిన పని అతను ఎందుకు చేయాల్సి వచ్చింది అనే విషయాలు సినిమా చూసి తెలుసుకోవాలి. ఈ సినిమాలో రవితేజ సరసన అనూ ఇమ్మాన్యుయల్ నటించింది. ఇక సుశాంత్ మేఘా ఆకాష్ ఫరియా అబ్దుల్లా దక్షా నగర్కర్ పూజిత పొన్నాడలు కీలక పాత్రల్లో నటించారు. ఎలాగూ ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది.. ఎటూ ఇప్పుడు అందరికీ లాంగ్ వీకెండ్. కాబట్టి... థియేటర్ లో మిస్ అయినవారు ఓటీటీలో చూసి ఆనందించవచ్చు

మళ్లీ ఇన్నాళ్లకు తెలుగులో ఆండ్రియా..



విక్టరీ వెంకటేష్ హీరోగా.. హిట్ సినిమా డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో రాబోతున్న సైంధవ్ సినిమా గురించి అందరికీ తెలిసిందే. హీరోగా వెంకీ కి ఇది 75వ చిత్రం. గత నెలలో ప్రారంభమైన ఈ చిత్రం ప్రస్తుతం వైజాగ్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. నిహారిక ఎంటర్టైన్మెంట్ పతాకం పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్లో తొలి షెడ్యూల్ను ఇటీవలే పూర్తి చేసుకుంది.ఈ సినిమాలో వెంకీ పక్కన శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా నటిస్తోంది. అలాగే ఆండ్రియా జెరెమియా కూడా ఈ చిత్రంలో కనిపించబోతోంది. ఆమె పదేళ్ల తర్వాత వెంకీ చిత్రంలో నటించనుంది. గతంలో తడాఖా చిత్రంలో నటించి మెప్పించిన ఈ బ్యూటీ తాజాగా సైంధవ్ చిత్రంలోనూ నటించబోతోంది. జాస్మిన్ కనిపించేందుకు సిద్ధం అవుతోంది. ఇదే విషయాన్ని చిత్రబృందం పోస్టర్ ద్వారా వెల్లడించింది.అందులో ఆండ్రియా జెరెమియా గన్ చేతపట్టుకొని బైక్ పై చాలా స్టైలిష్ గా కూర్చొని కనిపించింది. బ్లాక్ కలర్ బ్రా పైనుంచి బ్లాక్ కలర్ డెనిమ్ కోట్ వేసుకొని కోపంగా చూస్తూ అదరగొడుతోంది. 2005లో కందానాల్ ముదల్ అనే తమిళ సనిమాతో సినీ రంగంలో అడుగు పెట్టిన ఈ క్యూట్ బ్యూటీ తెలుగు తమిళ మలయాళ చిత్రాల్లో నటించింది. ముఖ్యంగా యుగానికి ఒక్కడు చిత్రంలో కనిపించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది.బాలీవుడ్ వర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెడుతున్నారు. ఈ చిత్రంలో ప్రతీ పాత్రకు ప్రత్యేకత ఉందని.. చిత్రబృందం చెబుతోంది. అలాగే సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా.. ఎస్ మణికందన్ కెమెరా మాన్ గా పని చేస్తున్నారు. గ్యారీ బీ హెచ్ ఎడిటర్ గా మరియు అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా కిషోర్ తాళ్లూరు సహ నిర్మాతగా పని చేస్తున్నారు. సైంధవ్ సినిమా మెడికల్ మాఫియా బ్యాక్ డ్రాప్ తో వస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో వెంకటేష్ చాలా పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. అయితే ఈ సినిమా వెంకీ పాత ప్రేక్షకులను కట్టిపడేయడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది.

చరణ్ 16" పై లేటెస్ట్ క్లారిటీ.!



ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియార అద్వానీ హీరోయిన్ గా మావెరిక్ దర్శకుడు శంకర్ కాంబినేషన్లో భారీ చిత్రం "గేమ్ ఛేంజర్" చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ సినిమా చరణ్ కెరీర్ లో 15వ సినిమా కాగా నెక్స్ట్ చరణ్ తన 16వ సినిమాని అయితే ఉప్పెన సెన్సేషన్ దర్శకుడు బుచ్చిబాబు సాన తో అయితే ఓకే చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది అని అప్పుడు టాక్ టాక్ రాగా రీసెంట్ గా అయితే ఓ ప్రముఖ వ్యక్తి కి చెందిన బయో పిక్ గా చేస్తున్నారని కొన్ని రూమర్స్ పెద్ద ఎత్తున వైరల్ గా మారాయి. అయితే దీనిపై ఇప్పుడు క్లారిటీ తెలుస్తోంది. ఈ సినిమా అసలు ఎలాంటి బయో పిక్ కాదని ఎవరి జీవితంతో కూడా సంబంధం లేని కథ అని తెలుస్తోంది. అలాగే బుచ్చిబాబు పూర్తిగా ఫిక్షనల్ కథను అయితే చరణ్ కోసం సిద్ధం చేసుకున్నాడని టాక్. దీనితో అయితే ఈ లేటెస్ట్ రూమర్స్ లో ఎలాంటి నిజం లేదని చెప్పాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com